# ఇస్లాంకు అనుకూలంగా ఒక నిర్ణయాత్మక వాదన

**(Hujjatul Islam)**

:రచన:


హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

# ఇస్లాంకు అనుకూలంగా ఒక నిర్ణయాత్మక వాదన

రచన

**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని**

**మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం**

**అనువాదం**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

حُجَّةُ الْإِسْلَام

పుస్తకం పేరు : ఇస్లాంకు అనుకూలంగా ఒక నిర్ణయాత్మక వాదన
రచన : హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం
అనువాదం : హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్
ముద్రణ : 2025
ప్రతులు : 300
ముద్రణాలయం : ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్
ప్రచురణ : నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ 143516, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్, ఇండియా.

Name of Book : Islam ku anukoolangaa oka nirnyaatmaka vaadana (Hujjat-ul- Islam)
(A Conclusive Argument in Favour of Islam)
Author : Hazrat Mirza Ghulam Ahmad Qadiani Alaihissalam
First Edition : 2025
Copies : 300
Telugu Translation : Hafiz Syed Rasool Niyaz
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in

# విషయ సూచిక


| క్ర.సం. | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1 | తొలి పలుకులు | IV |
| 2 | రచయిత ఫోటో | V |
| 3 | రచయిత పరిచయం | VII |
| 4 | పుస్తక పరిచయం | IX |
| 5 | ప్రథమ ఉర్దు టైటిల్ | XI |
| 6 | ప్రథమ ఉర్దు టైటిల్ అనువాదం | XII |
| 7 | ఇస్లాంకు అనుకూలంగా ఒక నిర్ణయాత్మక వాదన | 1 |
| 8 | డా॥ పాద్రీ క్లార్క్ గారి పవిత్ర యుద్ధం, వారితో పోటీకి కరపత్రం | 4 |
| 9 | మియాఁ బటాల్వీ గారి సమాచారం కొరకు కరపత్రం | 13 |
| 10 | మిస్టర్ అబ్దుల్లాహ్ ఆథమ్ గారి లేఖకు సమాధానం | 15 |
| 11 | షేఖ్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గురించి ఒక భవిష్యవాణి | 22 |
| 12 | వాగ్దత్త మసీహ్ పేరున ముహమ్మద్ బఖ్ష్ ఉత్తరం | 25 |
| 13 | ముహమ్మద్ బఖ్ష్ పాంధా పేరున డా॥ మార్టిన్ క్లార్క్ గారి లేఖ | 27 |
| 14 | మిర్జా గులాం అహ్మద్ గారి తరపున జండియాలా క్రైస్తవుల పేరున రిజిష్ట్రి ఉత్తరం – దివి: 13 మే 1893 | 29 |
| 15 | అమృత్సర్ మెడికల్ మిషన్ – 18 ఏప్రిల్ 1893 | 33 |
| 16 | అమృత్సర్–1893 ఏప్రిల్ 24 తేదీ నాటి డా॥ క్లార్క్ గారి లేఖ అనువాదం | 37 |
| 17 | క్రైస్తవులు, ముస్లింల మధ్య జరుగు చర్చకు కుదిరిన నిబంధనలు, ఏర్పాట్లు | 38 |
| 18 | పాద్రి గారల ఏప్రిల్ 24వ తేదీ నాటి ఉత్తరానికి ఏప్రిల్ 25వ తేదీన పంపబడిన రిజిష్ట్రి ఉత్తరం | 41 |
| 19 | పదకోశం | 44 |

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ


# తొలి పలుకులు

ఇస్లాం ధర్మమే సజీవమైనదని నిరూపించుటకు చేపట్టిన కొన్ని ముఖ్యమైన విషయాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పుస్తకంలో ప్రజలకు తెలియజేశారు. ఏప్రిల్ 1893లో హుజ్జతుల్ ఇస్లాం అను ఈ పుస్తకాన్ని ప్రచురించారు. ఇస్లాం శుభాల గురించి చర్చించుటకు డా॥ హెన్రీ మార్టిన్ క్లార్క్ గారితో పాటు ఇతర క్రైస్తవ మిత్రులను హుజూర్ (అ) ఆహ్వానించారు. చర్చల నియమాల గురించి జండియాలా ముస్లింలు– డా॥ హెన్రీ మార్టిన్ క్లార్క్ గారి మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా ఇందులో పొందు పర్చబడినవి. ఒక దివ్య స్వప్నం ఆధారంగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ నాపై విశ్వాసం ప్రకటించునని చేసిన భవిష్యవాణి కూడా ఈ పుస్తకంలో ముద్రించబడెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదంతో ఈ అద్భుత రచనను తెలుగులో అనువదించి ముద్రిస్తున్నాం. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు ఇంచార్జి తెలుగు డెస్క్ ఖాదియాన్ దీనిని తెలుగులో అనువదించగా తెలుగు రివ్యూ కమిటి అధ్యక్షులు గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్, గౌ॥ ముహమ్మద్ అయ్యూబ్ ఖాన్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగు గాక! సత్యాన్వేషులందరికి ఈ పుస్తకము ఆధ్యాత్మికంగా ప్రయోజనం కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*

*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాం

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశము, పంజాబ్ రాష్ట్రము, జిల్లా గుర్దాస్‌పూర్‌లోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యం నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్ధనలు), పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున ఇస్లాం దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యే వారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచ మంతటాలో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తకు మధ్య సంబంధమేర్పరచు అర్హత గల ధర్మము ఇస్లాం మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు (అ) తెలిపారు.

చిన్నతనము నుండే వారు (అ) సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి

సంభవించెను. కావున ప్రపంచ వ్యాప్తంగా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో వారు (అ) ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటంలోని 216 కంటే అధిక దేశాలలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు అలైహిస్సలాం పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం వ్యవస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం వారి అలైహిస్సలాం అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు అహ్మదియ్య సంస్థలో ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం మసీహ్ ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ లండన్ కేంద్రంగా విధులు నిర్వహిస్తున్నారు.

## (పుస్తక పరిచయం)

# ఇస్లాంకు అనుకూలంగా ఒక నిర్ణయాత్మక వాదన

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

బరకాతుద్దుఆ పుస్తకం తర్వాత హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ఏప్రిల్ 1893లో హుజ్జతుల్ ఇస్లాం అను పుస్తకాన్ని ప్రచురించారు. ఈ పుస్తకంలో హుజూర్ (అ) ప్రపంచంలో సజీవ, శుభప్రద మరియు తమలో ఆకాశ కాంతిని కలిగి ఉన్న ధర్మం కేవలం ఇస్లాం మాత్రమేనని వ్రాశారు. ఇందుకు గల సాక్ష్యాల సంకేతాలు ఇప్పటికి  గత మాదిరిగానే ఉన్నవని, క్రైస్తవ మతం అంధకారంలో పడి ఉన్నదని, సజీవ మత లక్షణాలు అందులో శూన్యమని  తెలుపుటకు డా॥ హెన్రీ మార్టిన్ క్లార్క్ గారితో పాటు ఇతర క్రైస్తవ మిత్రులను హుజూర్ (అ) ఆహ్వానించారు. 1893 మే 22వ తేదీన జరగాల్సిన చర్చ కొరకు అనివార్య నియమాలు కూడా ఇందులో పొందుపర్చబడినవి. రెండు మతాలలో ఏ ధర్మం నిజమైనదో, సజీవమైనదో భవిష్యత్తులో నిర్ణయించుటకు చర్చతో పాటు ముబాహల (అసత్యునిపై శాపం పడుటకు చేయు పరస్పర ప్రార్థన) చేయుటకు, సంకేతం ప్రదర్శించుటకు కూడా క్రైస్తవులను ఆహ్వానించిరి.  ఇలాగే జండియాలా ముస్లింలు-డా॥ హెన్రీ మార్టిన్ క్లార్క్ గారి మరియు  హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా ఇందులో పొందుపర్చబడినవి.

ఒక దివ్య స్వప్నం ఆధారంగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ నాపై విశ్వాసం ప్రకటించునని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం

చేసిన భవిష్యవాణి మరియు తాను మృతి చెందక ముందు నన్ను నిరాకరించు పని పట్ల అతడు పశ్చాత్తాపం వ్యక్తపరచునని కూడా ఈ పుస్తకంలో ప్రస్తావించబడెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ముబాహలకు ఆహ్వానించినప్పుడు అతడు ముబాహలలో పాల్గొనక పోవడంతో ఈ భవిష్యవాణి కార్యరూపం దాల్చెను. ముబాహల కంటే ముందే హుజూర్ అలైహిస్సలాం ఒక కర పత్రం ద్వారా ఈ విషయాన్ని ఇట్లు ముద్రించిరి.

"ఒక వేళ షేఖ్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ హిజ్రి 1310 జీఖాద నెల 10వ తేదీన ముబాహలహ్ కొరకు హాజరు కాని పక్షములో నన్ను అవిశ్వాసి అని ప్రకటించుటలో పశ్చత్తాపపడునని అతని గురించి ప్రకటించబడిన భవిష్యవాణి పూర్తి అయినట్లు భావించబడును."

*(సచ్చాయి కా ఇజ్‌హార్-రూహానీ ఖజాయిన్ సంపుటి 6 పుట 82)*

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు హయాంలో న్యాయమూర్తి లాలా దేవ్‌కీ నన్దన్ సమక్షంన జిల్లా గుజ్రాన్‌వాలా న్యాయస్థానంలో దైవసాక్షిగా ప్రమాణం చేసి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సంఘాన్ని ముస్లిం వర్గాలలో పరిగణిస్తున్నట్లు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ సాక్ష్యమిచ్చెను. ఇలా ఈ భవిష్యవాణి బాహ్య రూపంలో కూడా పూర్తి అయ్యెను.

الحمد للہ کہ رسالہ تالیف کردہ مجدد دوران
مسیح الزمان مرزا غلام احمد رئیس قادیان
موسوم بہ

# حُجّۃُ الاِسلام

جسمیں ڈاکٹر ایچ مارٹن کلارک صاحب اور بعض دوسرے عیسائی صاحبوں کو اس عظیم الشان دعوت کے لئے بلایا گیا ہے کہ دنیا میں زندہ اور بابرکت اور آسمانی روشنی اپنے اندر رکھنے والا مذہب صرف اسلام ہی ہے جس کے ثبوت کے نشان اب بھی اُسکے ساتھ ایسے ہی ہیں جیسا کہ پہلے تھے اور اس رسالہ میں یہ بھی بیان کیا گیا ہے کہ عیسائی مذہب تاریکی میں پڑا ہوا ہے اور زندہ مذہب کی علامتیں اس میں موجود نہیں ہیں اور جو ۲۲ مئی ۱۸۹۳ء کو مباحثہ قرار پایا ہے اسکی ضروری شرائط بھی اس میں درج ہو کر معہ بعض اور اشتہارات کے جو شیخ محمد حسین بٹالوی وغیرہ کے متعلق ہیں

---

اتمام حجت کی غرض سے ۸ مئی ۱۸۹۳ء کو باہتمام شیخ نور احمد صاحب
مہتمم مطبع ریاض ہند امرتسر میں شائع ہوا

قیمت فی جلد ۱ر
تعداد جلد ۷۰۰

**(ఉర్దు ప్రథమ టైటిల్ అనువాదం)**

ఈ కాలపు ముజద్దిద్ (సంస్కర్త) ఖాదియాన్ నగర నాయకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు ఈ పుస్తకాన్ని రచించారు. దీని పేరు

# ఇస్లాంకు అనుకూలంగా ఒక నిర్ణయాత్మక వాదన

ఈ పుస్తకంలో హుజూర్ (అ) ప్రపంచంలో సజీవ, శుభప్రద మరియు తమలో ఆకాశ కాంతిని కలిగి ఉన్న ధర్మం కేవలం ఇస్లాం మాత్రమేనని వ్రాశారు. ఇందుకు గల సాక్ష్యాల సంకేతాలు ఇప్పటికి గత మాదిరిగానే ఉన్నవని, క్రైస్తవ మతం అంధకారంలో పడి ఉన్నదని, సజీవ మత లక్షణాలు అందులో శూన్యమని తెలుపుటకు డా॥ హెన్రీ మార్టిన్ క్లార్క్ గారితో పాటు ఇతర క్రైస్తవ మిత్రులను హుజూర్ (అ) ఆహ్వానించారు. 1893 మే 22వ తేదీన జరగాల్సిన చర్చ కొరకు అనివార్య నియమాలు కూడా ఇందులో పొందుపర్చబడినవి. షేఖ్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గురించి కొన్ని కరపత్రాలు కూడా ఇందులో ప్రచురించబడినవి.

**వాదనను నిరూపించుటకు 1893 మే 8వ తేదీన షేఖ్ నూర్ అహ్మద్ గారి పర్యవేక్షణలో రియాజ్ హింద్ ముద్రణాలయం అమృత్సర్‌లో ముద్రించబడెను.**

ధర ఒక ప్రతికి ఒక ఆనా ప్రతులు:700

# ఇస్లాంకు అనుకూలంగా

# ఒక నిర్ణయాత్మక వాదన

قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا

(అష్షమ్స్:91/10) అనగా కనుక దీనిని (ఆత్మను) పరిశుద్ధము చేసిన వాడు తమ ఆశయమును పొందునని (తెలిసికొనుము).

کوئی اُس پاک سے جو دل لگاوے
کرے پاک آپ کو تب اُسکو پاوے

అనగా పవిత్రునితో తమ హృదయాలను కలపాలని ఆశించినవారు తమను తాము పవిత్రులుగా చేసుకున్న తర్వాతనే అతణ్ణి పొందగలరు.

దేవుణ్ణి ప్రేమిస్తున్నవారు మాలో చాలా మందే ఉన్నారని ప్రతి జాతి ప్రకటిస్తుంది. కానీ సర్వ శక్తిమంతుడైన దేవుడు కూడా వారిని ప్రేమిస్తున్నాడా లేదా అనే విషయం నిరూపించవలసిన అవసరమున్నది. దేవుని ప్రేమ ఏమనగా మొదట వారి హృదయాల నుండి తెరను తొలగించ వలెను. ఎందుకనగా ఆ తెర వలన మానవుడు దేవుని ఉనికిపై నమ్మకం పొందలేడు. ఒక మసకబారిన, చీకటితో కూడిన జ్ఞానంతో అతని (దేవుని) ఉనికిని నమ్ముతుంటాడు. కొన్ని సార్లు పరీక్షించినప్పుడు అతని ఉనికినే నిరాకరిస్తుంటాడు. దైవవాణితో తప్ప మరో రకంగా ఈ తెర తొలగించ బడుట అసాధ్యం. **నేనున్నాను** అని **అల్లాహ్ తఆలా** స్వయంగా అతణ్ణి సంబోధిస్తు తాను శుభవార్త ఇచ్చిన రోజున మానవుడు స్వచ్ఛమైన జ్ఞాన చెలిమలో మునిగి తేలును. అప్పుడు మానవుని జ్ఞానం కేవలం తన ఊహలు లేదా కేవలం విన్నటువంటి ఆలోచనల వరకు మాత్రమే పరిమితం ఉండదు. వాస్తవానికి దేవుణ్ణి దర్శించినట్లే మానవుడు దేవుని

సమీపానికి చేరుతాడు. వైభవోపేతుడైన అల్లాహ్ స్వయంగా తన ఉనికి గురించి వార్త అందించిన రోజుననే మానవునికి దేవుని మీద సంపూర్ణ విశ్వాసం లభిస్తుందనే విషయం నిశ్చయంగా పూర్తిగా నిజమైనదే. ఇలాగే దేవుని ప్రేమకు రెండవ గుర్తింపు ఏమనగా అల్లాహ్ తఆలా తన ప్రియ దాసులకు తన ఉనికి గురించి వార్త అందించడమే కాక తన కరుణ, అనుగ్రహ ప్రభావాలను కూడా వారిపై వ్యక్తపరుస్తుంటాడు. అదెలాగనగా బాహ్యంగా ఆశలకందని వారి దుఆలు (ప్రార్థనల) ను ఆమోదించి తమ సువార్తవాణి, వాక్యం ద్వారా వారికి సమాచారం అందిస్తుంటాడు. అప్పుడు సర్వశక్తిమంతుడైన మా దేవుడు మా దుఆల (ప్రార్థనల) ను వింటాడు, మాకు సమాచారం అందిస్తాడు, కష్టాల నుండి మాకు మోక్షం ప్రసాదిస్తాడని వారి హృదయాలు సంతృప్తి చెందుతాయి. అదే రోజు మోక్షపు సమస్య కూడా అర్థమవుతుంది. సర్వశక్తిమంతుడైన దేవుని ఉనికి గురించి వారికి తెలుస్తుంది. చైతన్యపరచుటకు, హెచ్చరించుటకు కొన్ని సార్లు మిగతా ప్రజలకు కూడా నిజమైన స్వప్నాలు రావచ్చును. కానీ ఈ పద్ధతి చాలా గొప్ప స్థాయి, వైభవం కలిగి ఉండును. ఇది ప్రత్యేక సమీపులకు లభించు నటువంటి అల్లాహ్ తఆలా సంభాషణ. దైవ సమీప వ్యక్తి ప్రార్థన చేసినప్పుడు అల్లాహ్ తఆలా తన వైభవంతో అతనిపై ప్రకాశిస్తాడు. తన ఆత్మ అతనిపై అవతరింపజేస్తాడు. తన ప్రేమతో నిండిన పదాలతో అతని దుఆ (ప్రార్థన) ఆమోదించబడునని శుభవార్త అందిస్తాడు. ఈ సంభాషణ ఎవరితో అధికంగా జరుగుతుందో అతణ్ణి సందేశహరుడు లేదా ముహద్దస్ (مُحَدَّث) (సర్వశక్తిమంతుడైన దేవుని నుండి సమృద్ధిగా ప్రత్యక్షతను పొంది దైవవాణితో సత్కరించబడిన వ్యక్తి) అంటారు. నిజమైన ధర్మ సంకేతమే మనగా ఆ ధర్మ బోధనతో ముహద్దస్ స్థాయికి చేరే పవిత్రులు జన్మిస్తారు. వారితో అల్లాహ్ ప్రత్యక్షంగా సంభాషిస్తాడు. ఇస్లాం స్వచ్ఛత, సత్యానికి ప్రప్రథమ సంకేతం ఏమనగా ఇందులోని పవిత్రులతో అల్లాహ్ తఆలా

ఎల్లప్పుడు సంభాషిస్తుంటాడు.

تَتَنَزَّلُ عَلَيۡهِمُ الۡمَلٰٓـئِكَةُ اَلَّا تَخَافُوۡا وَلَا تَحۡزَنُوۡا

(హామీం అస్సజ్దహ్:41/31) అనగా వారిపై దేవదూతలు ఇట్లనుచు అవతరింతురు. భయ పడకుడు, పూర్వపు తప్పిదమునకు దుఃఖించకుడు.

కావున నిజమైన, సజీవ, ఆమోదిత ధర్మ ప్రామాణికం ఇదే. ఈ కాంతి ఇస్లాంలో మాత్రమే ఉన్నదని, క్రైస్తవ మతంలో ఈ కాంతి లేనే లేదని మనకు తెలుసు. డాక్టర్ క్లార్క్ గారు ఈ పోటీకి నిరాకరించినచో మృతుడు ఒక జీవిత వ్యక్తితో పోటీ పడలేదని, అంధుడు కండ్లున్న వ్యక్తికి సరి సమానం కాడనే నిదర్శనం వేలాది నిదర్శనాల కంటే గొప్పది. క్రైస్తవ ధర్మ అసత్యానికి, బూటకానికి ఈ నిదర్శనం సరిపోతుంది. ఇదే ఉద్దేశం, ఇదే నియమంతో పోటీ జరుగుతుంది.

وَالسَّلَامُ عَلٰى مَنِ اتَّبَعَ الۡهُدٰى

(అనగా సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

05 మే 1893

ఇట్లు

***మిర్జా గులాం అహ్మద్***

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
نَحۡمَدُهٗ وَنُصَلِّىۡ عَلٰى رَسُوۡلِهِ الۡكَرِيۡمِ

# డాక్టర్ పాద్రీ క్లార్క్ గారి పవిత్ర యుద్ధం, వారితో పోటీకి కరపత్రం

పై శీర్షికలో ప్రస్తావించబడిన డాక్టర్ గారు ఇస్లామీ ఉలమాల (పండితుల) తో ఒక పవిత్ర యుద్ధం చేయుటకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపినారు. ఈ యుద్ధం ఖచ్చితమైన తీర్పు కొరకు జరుగునని కూడా వారు తమ ఉత్తరంలో ప్రస్తావించారు. ఒక వేళ ముస్లిం పండితులు ఈ యుద్ధం నుండి తప్పుకున్నచో లేదా స్పష్టమైన ఓటమికి గురైనా భవిష్యత్తు లో క్రైస్తవ పండితులకు పోటీగా నిలబడే లేదా తమ మతాన్ని సత్యమైనదని లేదా క్రైస్తవ జాతి సమక్షంలో చర్చించే హక్కు వారికుండదని కూడా హెచ్చరించారు. నేను ఇటువంటి ఆధ్యాత్మిక యుద్ధాల కొరకే అవతరించ బడ్డాను, అల్లాహ్ తఆలాతో సువార్తవాణి పొందినందున ప్రతి మైదానంలో మేమే గెలుస్తామని నాకు తెలుసు. అందుకే ఈ యుద్ధం సంభవించి సత్యం అసత్యంలో స్పష్టమైన తేడా బహిర్గతం కావాలని మేము కూడా కోరుతున్నట్లు తక్షణమే ఉత్తరం ద్వారా డాక్టర్ గారికి సమాచారం అందించ బడెను. ఇంతటితో సరిపెట్టుకోక యుద్ధ సందేశ దూతలుగా కొందరు మిత్రులు డాక్టర్ గారి వద్దకు అనగా అమృత్సర్ పంపబడిరి. వారి పేర్లు క్రింద నమోదు చేయబడుతున్నవి.

(1) మిర్జా ఖుదా బఖ్ష్ గారు
(2) మున్షీ అబ్దుల్ హఖ్ గారు
(3) హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్ గారు
(4) షేఖ్ రహ్మతుల్లాహ్ గారు
(5) మౌల్వీ అబ్దుల్ కరీం గారు
(6) మున్షీ గులాం ఖాదిర్ ఫసీహ్ గారు
(7) మియాఁ ముహమ్మద్ యూసుఫ్ ఖాన్ గారు
(8) షేఖ్ నూర్ అహ్మద్ గారు
(9) మియాఁ ముహమ్మద్ అక్బర్ గారు
(10) హకీం ముహమ్మద్ అష్రఫ్ గారు
(11) హకీం నిమతుల్లాహ్ గారు
(12) మౌల్వీ గులాం అహ్మద్ గారు ఇంజనీర్
(14) మియాఁ ముహమ్మద్ బఖ్ష్ గారు
(15) ఖలీఫా నూరుద్దీన్ గారు
(16) మియాఁ ముహమ్మద్ ఇస్మాయిల్ గారు.

అప్పుడు డాక్టర్ గారి మరియు నా తరపున దూతలుగా వెళ్లిన నా మిత్రుల మధ్య కొన్ని చర్చలు జరిగిన తర్వాత ఏకగ్రీవంగా ఇట్లు నిర్ణయించబడెను. ఈ చర్చ అమృత్సర్ నగరంలో జరుగును. డాక్టర్ గారి తరపున గౌ॥ అబ్దుల్లాహ్ ఆథమ్ మాజీ ఎక్స్ట్రా అసిస్టెంట్ ఇందులో పాల్గొంటారు. రెండు పక్షాల సభ్యులు ముగ్గురు ముగ్గురు సహాయకులను తమ వెంట పెట్టుకోవచ్చునని కూడా నిర్ణయించబడెను. వ్యతిరేక పక్షంపై విమర్శించుటకు ఆరు, ఆరు రోజులు ఇవ్వబడెను. అదెట్లనగా వ్యతిరేక మతం, బోధన, విశ్వాసంపై విమర్శించుటకు మొదటి ఆరు రోజులు మాకు కేటాయించబడెను. ఉదా॥ హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం దైవత్వం, వారు మోక్ష ప్రదాత అనే అంశం గురించి సాక్ష్యాలు అడగవచ్చును లేదా

మసీహ్ మతంపై మరో విమర్శ సంధించవచ్చును. ఇలాగే వ్యతిరేక పక్షం కూడా ఆరు రోజుల వరకు ఇస్లామీ బోధనపై విమర్శలు సంధించవచ్చును. సమావేశ ఏర్పాట్ల కొరకు మరియు వ్యతిరేక పక్ష సభ్యులు అల్లరి చేయకుండా, అక్రమ చర్యలకు పాల్పడకుండా, అనవసర జోక్యం చేసుకోకుండా నిలువరించుటకు మరో కేంద్ర సమితి నియమించాలని కూడా నిర్ణయించబడెను. ప్రతి ఒక్క పక్ష జాతి నుండి యాభై మంది కంటే అధిక ప్రజలు పాల్గొనకూడదని కూడా పరస్పర అంగీకారంతో నిర్ణయించబడెను. రెండు పక్షాల సభ్యులు ఒక వంద టికెట్లను ముద్రించి యాభై యాభై టికెట్లను తమ తమ ప్రజలకు అందింతురు. టికెట్ చూపించకుండా ఎవరు లోనికి ప్రవేశించ లేరు. 1893 మే 22వ తేదీ నుండి ఈ చర్చ ప్రారంభించవలెనని చివరలో డాక్టర్ గారి ప్రత్యేక మనవితో నిర్ణయించబడెను. చర్చా వేదిక, చర్చా ప్రతిపాదన బాధ్యతలు డాక్టర్ గారికే అప్పగించబడెను. వారే ఇందుకు బాధ్యులగుదురు.

ఈ నియమ నిబంధనలన్నియు నిర్ణయించబడిన తర్వాత డాక్టర్ గారు మరియు నా సోదరులు మౌల్వీ అబ్దుల్ కరీం గారు ఈ దస్తావేజు మీద సంతకం చేశారు. అందులో పూర్తి షరతులు వ్రాయబడెను. 1893 మే 15వ తేదీన రెండు పక్షాల సభ్యులు చర్చా షరతులను ప్రచురించవలెనని కూడా నిర్ణయించబడెను. అనంతరం నా మిత్రులు ఖాదియాన్ చేరుకొనిరి.

డాక్టర్ గారు దీని పేరు **పవిత్ర యుద్ధం** అని పెట్టిరి. అందుకే నా మిత్రులు అంగకరించిన షరతులను నేను అంగీకరిస్తున్నానని 1893 ఏప్రిల్ 25వ తేదీన డాక్టర్ గారికి వ్రాశాను. రెండు పక్షాల సభ్యులపై ఈ పవిత్ర యుద్ధ ప్రభావం ఎలా పడుననే విషయం ముందస్తుగానే ప్రతిపాదించుట అనివార్యం. ఫలానా వ్యక్తి పరాజయానికి గురైనట్లు స్పష్టంగా ఎలా భావించ బడును. ఎందుకనగా హేతుబద్ధ, గ్రంథ పరమైన

చర్చలలో ఎంత స్పష్టంగా ఒక పక్షం విజయం సాధించినను రెండవ పక్ష ప్రజలు తాము ఓటమికి గురైనామని ఒప్పుకోరనే విషయం కొన్ని సంవత్సరాల అనుభవం ప్రకారం రుజువైనది. అంతటితో ఆగక చర్చలను ప్రచురిస్తున్నప్పుడు తమ దస్తావేజులలో చేర్పులు చేసి తామే విజయం సాధించామని నిరూపించుటకు ప్రయత్నిస్తుంటారు. గత ఆచారం ప్రకారం ఇలాగే చర్చ జరిగినచో ఈ చర్చ కూడా పాద్రీ గారలు మరియు ముస్లిం పండితుల మధ్య ఇప్పటి వరకు జరిగిన చర్చల మాదిరిగా ఒకటని ఒక బుద్ధిమంతుడు భవిష్యవాణి చేయగలడు. గమనించి చూసినచో ఇటువంటి చర్చలలో ఎలాంటి క్రొత్త విషయం కనిపించదు. పాద్రీల తరపున అవే సాధారణ విమర్శలు సంధించబడతాయి. ఉదా।। ఇస్లాం ఖడ్గ బలంతో వ్యాపించినది, ఇస్లాంలో బహుభార్యత్వ బోధన గలదు. ఇస్లాం స్వర్గం ఒక భౌతీక స్వర్గం అను మొదలగునవి. కావున మా తరపున కూడా అవే సామాన్య సమాధానాలుండును. అనగా ఇస్లాం మొదట ఖడ్గాన్ని లేపలేదు. అవసరమున్నప్పుడే శాంతి స్థాపన వరకు మాత్రమే ఇస్లాం ఖడ్గాన్ని వినియోగించెను. స్త్రీలు, పిల్లలు, మత గురువులను హత్య చేయకూడదని ఇస్లాం ఆదేశించెను. ఇస్లాంపై యుద్ధాన్ని మొదలు పెట్టినవారే ఖడ్గంతో హతమార్చబడిరి. ఖడ్గ యుద్ధాలను అన్నింటిని మించి తౌరాత్ (బైబిల్) బోధించెను. దాని వలన అనేక మహిళలు, పిల్లలు హత్యకు గురైరి. దేవుని దృష్టిలో ఆ నిర్దయ, కఠిన యుద్ధాలు తప్పుడు యుద్ధాలు కాక అతని ఆజ్ఞతోనే చేయబడినప్పుడు అదే దేవుడు ఈ ఇస్లామీ యుద్ధాల వలన అసంతృప్తికి గురి కావడం అన్యాయమగును. వాస్తవానికి ఇవి పీడితులైన పరిస్థితిలో లేదా శాంతిని స్థాపించు ఉద్దేశంతో అల్లాహ్ తఆలా పవిత్ర ప్రవక్త **సల్లల్లాహు అలైహి వసల్లం** చేయవలసి వచ్చెను. బహు భార్యత్వం గురించి మేము అదే సాధారణ సమాధానమిత్తుము. అనగా ఇస్లాం కంటే పూర్వం అధిక జాతులలో వందలాది, వేలాది భార్యలు

కలిగి ఉండేవారు. ఇస్లాం భార్యల సంఖ్యను తగ్గించినది, కాని పెంచలేదు. పవిత్ర ఖుర్ఆన్ ప్రత్యేక విశిష్టత ఏమనగా ఇది భార్యల సంఖ్య విచ్ఛల విడితనాన్ని రద్దు చేసి కుదించెను. ఇజ్రాయెలీ జాతిలోని పవిత్ర ప్రవక్తలు కొందరు వందలకు, వందల భార్యలు చేసుకోగా మరికొందరు ఏడు వందల వరకు కూడా చేసుకున్నారు. అటువంటి వారు చివరి శ్వాస వరకు వ్యభిచారంలోనే లీనమై ఉండిరా! వారిలోని కొందరు సత్యమూర్తులు మాత్రమే కాక సందేశహరులు కూడా ఉండిరి. అటువంటి వారు కూడా అక్రమ సంతానంగా పరిగణింపబడే వారా! ఇలాగే స్వర్గం గురించి కూడా అదే సాధారణ సమాధానముండును. అనగా ముస్లింల స్వర్గం కేవలం భౌతిక స్వర్గం కాదు. అదొక దైవ దర్శన గృహం. అది రెండు రకాల సత్కారాలు అనగా ఆధ్యాత్మిక, భౌతిక స్థలం. కానీ గౌరవనీయ క్రైస్తవుల నరకం కేవలం భౌతికమైనది.

కానీ ఇచట ఏర్పడు ప్రశ్న ఏమనగా ఈ చర్చల ఫలితం ఏమి ఏర్పడును. పూర్తిగా సత్యం, న్యాయంతో కూడిన ముస్లింల ఈ సమాధానాలను గౌ॥ క్రైస్తవులు స్వీకరిస్తారనే నమ్మకమేముంది. లేదా ఒక వ్యక్తిని దైవ స్వరూపినిగా మార్చుటకు మహిమలు మాత్రమే సరిపోతాయా లేదా బైబిల్‌లోని కొన్ని పంక్తులలో హజ్రత్ మసీహ్ ప్రస్తావనను మినహాయించి ఒక చోట మీరందరు దేవుని కుమారులని వ్రాసి ఉంది. మరో చోట మీరు అతని కుమార్తెలని వ్రాసి ఉంది. మరో చోట మీరందరు దేవుళ్ళని వ్రాసి ఉంది. వీటన్నింటిని బాహ్యంగా భావించుట అసాధ్యమైన విషయం. కావున పన్నెండు రోజులు అమృత్సర్ నగరంలో నివాసముండ వలసిన ఈ చర్చల మంచి ఫలితం వెలువడునని నేను భావించడం లేదు.

ఇవే కారణాల భావంతో ఒక రిజిస్టర్డ్ ఉత్తరం ద్వారా డాక్టర్ గారికి ఇట్లు సలహా పంపబడెను. ఆరు రోజుల తర్వాత అనగా రెండు

పక్షాల సభ్యులు తమ తమ ఆరు, ఆరు రోజులు పూర్తి చేసుకున్న తర్వాత వారి మధ్య ముబాహల కూడా జరగవలెను. ఇరువురు తమ ధర్మ సహాయం కొరకు అల్లాహ్ తఆలాతో ఆకాశ సంకేతం కోరుట సరిపోవును. ఆయా సంకేతాల ప్రత్యక్షమునకు ఒక సంవత్సరం గడవు విధించవలెను. ఏ పక్షానికి అనుకూలంగా మానవ శక్తులకు అతీతమైన, ప్రతిపక్షం పోటీకి నిలబడలేని ఆకాశ సంకేతం వెలువడునో పరాజయం పాలైన పక్షం అల్లాహ్ తఆలా తన ఆకాశ సంకేతంలో విజయం ప్రసాదించిన పక్ష ధర్మాన్ని అనుసరించుట అనివార్యం చేయవలెను. ధర్మాన్ని అనుసరించుటకు నిరాకరించినచో ఓడిన పక్షం తన సగం ఆస్తిని ఆ సత్యమైన ధర్మ సహాయం కొరకు విజయం సాధించిన పక్షానికి అప్పగించ వలెను. సత్యం, అసత్యం మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఏర్పడు విధానమిది. ఎందుకనగా సంకేతం చూపుటలో పూర్తిగా విఫలమైన పక్షం మరియు ఒక మహిమాన్విత సంకేతం చూపి అది విజయం సాధించిన విషయం స్పష్టంగా బహిర్గతమగును. ఇలా చర్చలన్నియు ముగిసి సత్యం స్పష్టమై పోవును. 1893 మే 23వ తేదీ అయిన నేటికి ఒక వారం గడిచినను డాక్టర్ గారి నుండి ఎలాంటి సమాధానం రాలేదు.

కావున ఈ కరపత్రం ద్వారా డాక్టర్ గారితో పాటు వారి పక్షపు ఇతర సభ్యులందరితో చేయు మనవి ఏమనగా ఏ విధంగానైతే వారు ఈ చర్చకు పవిత్ర యుద్ధం అని నామకరణం చేసి ముస్లింలు మరియు క్రైస్తవులలో స్పష్టమైన తీర్పు వెలువడాలని నిజమైన, శక్తిమంతుడైన దేవుడు ఎవరితో ఉన్నాడో తెలియాలని ఆశించినందున, దీనిని సాధారణ చర్చలతో ఆశించుట వృధా అగును. వారికి సదుద్దేశమున్నచో ఆకాశ సహాయంతో సత్యం, బూటకాన్ని పరీక్షించుటకు ఇంతకు మించిన ఉత్తమ పద్ధతి మరొకటి లేదు. ఈ పద్ధతిని నేను మనస్ఫూర్తిగా అంగీకరించాను.

హేతుబద్ధ, గ్రంథ పరమైన నిదర్శనాలతో చేయబడు చర్చ పద్ధతి

కూడా నా దృష్టిలో అంత అవసరం లేదు. కాని దానిని కూడా నేను ఒప్పుకొంటున్నాను. దానికి తోడుగా అవసరమైన విషయాలు ఏమనగా ప్రతి ఒక్కరి ఆరు రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పైన సూచించిన పద్ధతి ప్రకారం నాకు మరియు ప్రతి పక్ష సభ్యులలో ముబాహల సంభవించ వలెను. మేము ముబాహల చేస్తామని రెండు పక్షాల సభ్యులు ముందుగానే ప్రచురించవలెను. అనగా ఈ క్రింది విధంగా దుఆ (ప్రార్థన) చేయుదురు. ఓ మా దేవుడా! మేము అబద్ధీకులమైనచో ప్రతి పక్ష సంకేతంతో మమ్ములను అవమానపర్చుము. ఒక వేళ మేము సత్యవంతులమైనచో మాకు సహకరిస్తు ఆకాశ సంకేతాన్ని బహిర్గతం చేసి ప్రతిపక్షాన్ని అవమానానికి గురి చేయుము. ఈ ప్రార్థన సమయాన రెండు పక్షాల సభ్యులు ఆమీన్ (اٰمِیۡن) అందురు. దీని గడువు ఒక సంవత్సరం ఉండును. పైన సూచించిన శిక్ష పరాజిత పక్షానికి విధించబడును.

ఒక సంవత్సర కాలంలో రెండు పక్షాల తరపున ఎలాంటి సంకేతం ప్రత్యక్షం కాని పరిస్థితిలో లేదా రెండు పక్షాల తరపున ప్రత్యక్షమైన స్థితిలో తీర్పు ఎలా వెలువడుననే ప్రశ్న తలెత్తినచో దీనికి సమాధానమేమనగా ఇటువంటి పరిస్థితిలో కూడా ఈ పుస్తక రచయిత అయిన నేను నన్ను పరాజితునిగా భావింతును. పైన ప్రస్తావించబడిన శిక్షను అనుభవింతును. ఎందుకనగా నేను దేవుని తరపున అవతరింపబడ్డాను, విజయం పొందుతానని శుభవార్త పొందాను. కావున ఎవరైనా గౌరవనీయ క్రైస్తవ వ్యక్తి నాకు పోటీగా సంకేతం ప్రదర్శించినచో లేదా నేను ఒక సంవత్సరం వరకు సంకేతం ప్రదర్శించలేక పోయినచో నేనే అసత్యుడనని స్పష్టమై పోవును. వైభవోపేతుడైన అల్లాహ్ ప్రమాణంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన సువార్తవాణి ద్వారా నాకిట్లు తెలిపెను. ఎలాంటి భేదం లేకుండా ఇతర మానవుల వలెనే హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఉండిరి. కాని అతడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సత్యమైన సందేశహరుడు, ప్రవక్త,

పవిత్రునిగా ఉండెను. ఇంకా నాకిట్లు తెలుపబడెను. మసీహ్‌కు ఇవ్వబడిన శుభాలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలన నీకు ప్రసాదించబడినవి. నువ్వే వాగ్దత్త మసీహ్‌వి, నీకు తోడుగా ఒక ప్రకాశ వంతమైన ఆయుధం వున్నది. అది అంధకారాన్ని తునాతునకలు చేయును. శిలువను ముక్కలు, ముక్కలు చేయును. ఈ విషయాల నేపథ్యంలో నా సత్యం కొరకు ముబాహల తర్వాత నా తరపున ఒక సంవత్సర కాలంలో సంకేతం బహిర్గతమగుట తప్పనిసరి. సంకేతం బహిర్గతం కాని యెడల నన్ను సర్వశక్తిమంతుడైన దేవుడు పంపనట్లే. పైన ప్రస్తావించిన శిక్షతో పాటు మరణ శిక్షకు అర్హుడనైతాను. కనుక నేను నేడు ఈ విషయాలన్నిటిని అంగీకరిస్తు కరపత్రం ముద్రిస్తున్నాను.

ఈ కరపత్రం ముద్రించిన తర్వాత డాక్టర్ గారు కూడా క్రింది విధంగా కరపత్రం ముద్రించుట సమంజసం, అనివార్యమని తెలుస్తుంది. ముబాహల తర్వాత మిర్జా గులాం అహ్మద్‌ను బలపరుస్తు ఒక సంవత్సరం లోపు ఏదేని సంకేతం బహిర్గతమైన తర్వాత అందుకు పోటీగా అదే సంవత్సరంలో మేము ఏదేని సంకేతం ప్రదర్శించుటలో విఫలమైనచో తక్షణమే ఇస్లాం ధర్మాన్ని స్వీకరింతుము. లేనిచో తమ మొత్తం ఆస్తిలోని అర్థ భాగాన్ని ఇస్లాం ధర్మ సహాయ ఉద్దేశంతో విజయం సాధించిన ప్రతి పక్షానికి సమర్పింతుము. భవిష్యత్తులో ఎన్నడు ఇస్లాంకు పోటీగా మేము నిలబడము. నేను నా గురించి చాలా అధిక షరతులు, నియమాలను విధించుకున్నానని వారి కొరకు సులభ షరతులు, నియమాలను నిర్ణయించిన విషయాన్ని ఇచట డాక్టర్ గారు గమనించవలెను. వారు నాకు పోటీగా సంకేతం చూపినప్పుడు నేను కూడా సంకేతం చూపినను వారే సత్యవంతులుగా నిర్ణయించబడుదురు.

డాక్టర్ గారు విఫలమై ప్రదర్శించలేని సంకేతాన్ని నేను ప్రదర్శించి నప్పుడు మాత్రమే నేను సత్యవంతునిగా నిర్ణయించబడుదును. ఈ

కరపత్రం ముద్రించిన తర్వాత డాక్టర్ గారు పోటీగా కరపత్రాన్ని ముద్రించని యెడల వారు విముఖులైనట్లు స్పష్టంగా భావించబడును. కాని వారు దీని గురించి అనగా ఇస్లాంకు పోటీగా సంకేతాన్ని ప్రదర్శించుట లో తాము, తమ జాతి విఫలమైనట్లు ప్రచురించుటకు అంగీకరించినచో మేము వారి హేతుబద్ధ, గ్రంధ పరమైన చర్చకు హాజరైతాము. ఇట్లు వ్రాయవలెను. ఆకాశ సంకేతాలు ప్రదర్శించుట ఇస్లాంతో మాత్రమే సాధ్యమగును. క్రైస్తవ ధర్మంలో ఇలాంటి శుభాలు అసాధ్యం. నా స్నేహితుల సమక్షంలో డాక్టర్ గారిట్లు చెప్పినట్లు కూడా నేను విన్నాను. జంఢియాలా ముస్లింలతో కాకుండా మేము అహ్మదియ్య సంఘ సభ్యులతోనే చర్చ కొనసాగింతుము. అహ్మదియ్య సంఘం మాత్రమే సత్యమైన ముస్లింలని డాక్టర్ గారికి స్పష్టంగా తెలుపుతున్నాం. వీరు దేవుని శాసనంలో మానవ అభిప్రాయాన్ని కలుషితం చేయరు. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా నిరూపితమైన మేరకు మాత్రమే హజ్రత్ మసీహ్ స్థాయిని నమ్ముతారు.

وَالسَّلَامُ عَلٰی مَنِ اتَّبَعَ الْهُدٰی

(అనగా సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

✡ ✡ ✡

# మియాఁ బటాల్వీ గారి సమాచారం కొరకు కరపత్రం

షేఖ్ బటాల్వీ గారిని అరబ్బి విశ్లేషణ రచించుటకు ఆహ్వానించిన కరపత్రం వారికి 1893 ఏప్రిల్ ఒకటవ తేదీన అందించబడెను. ఆ కరపత్రాన్ని లాహోర్ తీసుకొని వెళ్ళిన మిర్జా ఖుదా బఖ్ష్ గారు ఇట్లు సందేశం తీసుకొని తిరిగి వచ్చిరి. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి రెండు వారాల వరకు సమాధానం ముద్రించి పంపుతానని బటాల్వీ గారు వాగ్దానం చేశారు. కావున రెండు వారాల వరకు నిరీక్షించబడెను. కాని ఎలాంటి సమాధానం రాలేదు. మరల వారికి గుర్తు చేయించబడెను. అప్పుడు నా రకపత్రంలో ప్రచురించబడిన తమ ఉత్తరంలో ఏప్రిల్ నెలలోనే సమాధానం ముద్రించి పంపుతామని బదులిచ్చిరి. ఇప్పుడు ఏప్రిల్ నెల కూడా గడిచి పోయింది. బటాల్వీ గారు రెండు సార్లు వాగ్దానం చేసి పాటించలేదు. మేము వారిని నిందించడం లేదు. కాని వారికే సిగ్గుండ వలెను. ఎందుకనగా వాస్తవాలు తెలుసుకోకుండానే వారు స్వయంగా ఇతరులను అసత్యులు, వాగ్దాన భంగికులని నిందిస్తారు. కాని వారు స్వయంగా తమ వాగ్దానాలను గౌరవించరు. అవునని లేదా కాదని కూడా ఇందుకు సమాధానం ఇవ్వవచ్చును. అయినను పూర్తిగా ఒక నెల వరకు దాట వేశారు. ఈ నెలను మేము కేవలం నిరీక్షణలో గడిపినాము. ఇప్పుడు మాకు కూడా రెండు ముఖ్యమైన పనులు ఎదురైనవి. ఒకటి డాక్టర్ క్లార్క్ గారితో చర్చ, రెండవది ఒక ముఖ్యమైన పుస్తకాన్ని రచించుట. ఇస్లాంను ధృవీకరించుటకు ఇది అమెరికా పంపబడును. ప్రపంచంలో ఇస్లాం మాత్రమే సత్యమైన, సజీవ ధర్మమనే అంశమే దాని సారాంశం. అందుకే

మియాఁ బటాల్వీ గారికి సమాచారం పంపుతున్నదేమనగా ఈ రెండు పనుల కంటే ముందు తమరి సమాధానం వచ్చినచో విధిలేని పరిస్థితిలో ఈ రెండు పనులను ముగించుక్ను తర్వాత మాత్రమే తమతో పోటీ కొరకు మరొక తేదీ ప్రచురించబడును.

✶ ✶ ✶

# మిస్టర్ అబ్దుల్లాహ్ ఆథమ్ గారి లేఖకు సమాధానం

నేడు కరపత్రం వ్రాసి ఇప్పుడే ముగించిన తర్వాత తపాలా ద్వారా మిస్టర్ ఆబ్దుల్లాహ్ ఆథమ్ గారి ఉత్తరం నాకు అందినది. పైన ప్రస్తావించ బడిన చర్చ గురించి నేను వీరికి మరియు డాక్టర్ క్లార్క్ గారికి వ్రాసిన లేఖకు ఇందులో సమాధానం గలదు. కావుని ఆ ఉత్తరానికి విమర్శ, సమాధానం రూపంలో జవాబులు వ్రాస్తున్నాను.

**(1) విమర్శ**

ప్రాచీన బోధనలకు క్రొత్త మహిమ అవసరమున్నదనే విషయాన్ని మేము విశ్వసించం. అందుకే మహిమల అవసరం గాని లేదా శక్తి గాని మాకు లేనే లేదు.

**సమాధానం**

మహాశయులారా! నేను మహిమ అనే పదాన్ని నా ఉత్తరంలో వాడనే వాడలేదు. మహిమను ప్రదర్శించుట నిస్సందేహంగా ప్రతి ఒక్కరి పని కాదు. అది సందేశహరుల, ప్రవక్తల పని. కాని ప్రతి వృక్షం తన ఫలాలతో గుర్తించబడుననే విషయం మీకు తెలుసు, దానిని మీరు నమ్ముతారు. విశ్వాసుల ఫలాల ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నట్లు పవిత్ర క్రొత్త నిబంధన (ఇంజీల్)లో కూడా ఉంది. మీరు అర్థం చేసుకు న్నారని నేను భావిస్తున్నాను. అందుకే వివరించవలసిన అవసరం లేదు. విశ్వాస ఫలాలను ప్రదర్శించే శక్తి కూడా మీకు లేదా? అని నేను ప్రశ్నిస్తున్నాను.

**(2) విమర్శ**

తమరు ఏదేని మహిమ ప్రదర్శించాలని భావిస్తున్నచో దానిని తిలకించుటకు మేము నిశ్చయంగా సిద్ధంగా ఉన్నాము. తమరి మహిమతో

సాధ్యమైనంత వరకు మేము తమను తాము సంస్కరించుటను మా అదృష్టంగా భావింతుము.

## సమాధానం

నిస్సందేహంగా తమరి ఈ వాక్యం నీతి, నిజాయితితో కూడినది. న్యాయాన్ని పూర్తిగా దృష్టి యందుంచుకొననిదే ఎవరి నోట ఇది సంపూర్ణంగా వెలువడే అవకాశం లేదు. తమరి మహిమతో సాధ్యమైనంత వరకు మేము తమను తాము సంస్కరించుకొనుటను మా అదృష్టంగా భావింతుమనే తమరి ఈ వాక్యం కొంత వివరణ ఆశిస్తున్నది. ప్రపంచం లో ప్రస్తుతమున్న ధర్మాలన్నిటిలో పవిత్ర ఖుర్ఆన్ పరిచయం చేసిన ధర్మం మాత్రమే సత్యంపై, సర్వశక్తిమంతుడైన దేవుని అభీష్టం మేరకు ఉన్నది. لَا اِلٰهَ اِلَّا اللهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللهِ (అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. ముహమ్మద్ స.అ.స. అల్లాహ్ ప్రవక్త) అనేది మోక్ష గృహంలో ప్రవేశించుటకు ద్వారముగా నున్నదని సకల జనులకు సందేశం అందించుట కొరకు మాత్రమే నేను అవతరించబడ్డాను. సంకేతాన్ని తిలకించిన తర్వాత దానిని స్వీకరించుటకు ఇప్పుడు మీరు హృదయ పూర్వకంగా సిద్ధంగా ఉన్నారా! పైన ప్రస్తావించబడిన మీ వాక్యం వలన నాకు నమ్మకం కలుగుతుంది. మీరు సిద్ధంగా ఉన్నచో కొన్ని వరుసలను మూడు పత్రికలు అనగా నూర్ అఫ్షాం, మన్షూరె ముహమ్మదీ మరియు మరో ఆరియ పత్రికలో ఇట్లు ప్రచురించండి. మేము దేవుణ్ణి అన్ని చోట్ల ప్రత్యక్ష్యంగా ఉన్నట్లు నమ్ముతు తెలుపునదేమనగా 1893 మే 22వ తేదీన జరిగే చర్చ తర్వాత సర్వశక్తిమంతుడైన దేవుడు మిర్జా గులాం అహ్మద్‌నకు సహకరిస్తు అతణ్ణి బలపరుస్తు అతను ఇంతకు ముందే తెలిపిన దాని ప్రకారం ఏదేని సంకేతాన్ని బహిర్గతపర్చినచో ఆ సంకేతాన్ని తిలకించిన తర్వాత తక్షణమే మేము ఇస్లాంను స్వీకరింతుము. ఎలాంటి అవివేక విమర్శకు పాల్పడ కుండా మేము ఆ సంకేతాన్ని అంగీకరింతుమని

కూడా మేము వాగ్దానం చేస్తున్నాం. మేము అదే సంవత్సరం లోపు అటువంటి సంకేతమునే ప్రదర్శించిన యెడల ఉదా॥ సంకేత రూపంలో ఫలానా సమయంలో ఒక ప్రత్యేక వ్యక్తి లేదా ఒక వర్గం మీద ఫలానా దుర్ఘటన జరుగునని చేసిన భవిష్యవాణి గడువు లోపు పూర్తి అయినప్పుడు మాత్రమే ఆ సంకేతం నమ్మదగ్గదిగా, విమర్శకు ఆస్కారం లేనిదిగా భావించబడదు. తమ తరపున ఆ సంకేతానికి బదులుగా సంకేతం ప్రదర్శించనిచో తప్పకుండా దీనిని అంగీకరించవలసి ఉండును. సంకేతాన్ని తిలకించిన తర్వాత ఇస్లాం ధర్మాని స్వీకరించనిచో లేదా దానికి పోటీగా అదే సంవత్సరం లోపు దానికి సమానమైన మహిమాన్విత సంకేతాన్ని చూపనిచో వాగ్దాన భంగానికి పరిహారంగా తమ ఆస్తిలోని అర్థ భాగాన్ని ఇస్లాం సహాయం కొరకు వారికి అప్పగింతుము. ఒక వేళ మేము రెండవ నిబంధనను కూడా పాటించకుండా వాగ్దాన భంగానికి పాల్పడినచో ఈ వాగ్దాన భంగానికి పాల్పడిన తర్వాత మా గురించి ఏదేని క్రోధపు సంకేతం మిర్జా గులాం అహ్మద్ గారు బహిరంగంగా పత్రికల ద్వారా లేదా తమ ప్రచురిత పుస్తకాలలో ప్రచురించదలచినచో మా తరపున అనుమతి గలదు. ఈ విధంగా మీరు పేరు, ధర్మం, తండ్రి పేరు, చిరునామాతో వ్రాసి ఇవ్వ వలెను. రెండు పక్షాల సభ్యులలోని యాభై యాభై మంది ఆ దస్తావేజు మీద సాక్ష్యంగా సంతకం చేయవలెను. అనంతరం మూడు పత్రికలలో దానిని ప్రచురించవలెను. సత్యం బహిర్గతం కావాలని మీరు సంకల్పిస్తున్న కారణంగా మరియు ఈ ప్రమాణం మీ ధర్మంతో పాటు మా ధర్మానికి అనుకూలంగా ఉన్నందున దీనిని అంగీకరించుటకు దేవుని కొరకైనా మీరు వెనుకంజ వేయకండి. సత్య ధర్మపు కాంతులు, శుభాలను బహిర్గతం దేవుడు చేయు, ప్రపంచాన్ని ఒకే ధర్మం నీడన తీసుకొచ్చు సమయం ఇప్పుడు ఆసన్నమైనది. కావున మీరు ధైర్యం చేసి అందరికంటే ముందుగా ఈ మార్గంలో అడుగు వేసి తమ ప్రతిజ్ఞనను కూడా సత్యం, వీరత్వంతో

పూర్తి చేయండి. తద్వారా మీరు దేవుని దృష్టిలో సత్యమూర్తులుగా నిలుతురు. మీ సత్యానికి శాశ్వతంగా ఇదొక సంకేతంగా నిలుచును.

మేము ఇదంతా చేసి తీరుతాము, ఏదేని సంకేతం చూసిన తర్వాత ఇస్లాంను స్వీకరింతుము లేదా పైన ప్రస్తావించబడిన ఇతర నియమాలను పాటింతుము, ఈ ప్రతిజ్ఞను మూడు పత్రికలలో కూడా ప్రచురింతుమని మీరు తెలుపుతు మీరే (నేను) అసత్యునిగా నిరూపితమై, ఏదేని సంకేతం ప్రదర్శించుటలో విఫలమైనచో నీకు ఏ శిక్ష లభించునని నన్ను అడిగినచో దీనికిట్లు సమాధానమిస్తున్నాను. బైబిల్ తీర్పు మేరకు నేను మరణ శిక్షను స్వీకరింతును. ఇది చట్ట విరుద్ధమైనచో నా మొత్తం ఆస్తిని మీకు అప్పగింతును. మీరు తోచిన విధంగా నాతో సంతృప్తి పొందవచ్చును.

### (3) విమర్శ

దావాదారుడు ప్రకటించిన విధంగా మహిమ బహిర్గతమై, ఏదేని విషయాన్ని ధృవీకరించినట్లు ఉన్నప్పుడే మేము దానిని మహిమగా గుర్తింతుమని తమరు జ్ఞాపకముంచుకోగలరు.

### సమాధానం

దీనితో నేను ఏకీభవిస్తున్నాను. దావా భావమేమనగా ఉదా॥ ఒక వ్యక్తి తాను దేవుడు పంపినవానినని దావా చేసి తన దావా ధృవీకరణ కొరకు మానవ శక్తికి అతీతమైన ఏదేని భవిష్యవాణి చేసినప్పుడు ఆ భవిష్యవాణి సత్యమైనచో అతడు బైబిల్ ద్వితీయోపదేశ కాండము సూక్తి 18-18 ప్రకారం సత్యవంతునిగా నిరూపితమగును. ఏదేని విషయాన్ని ధృవీకరించునట్లు ఉండుట కూడా నిజమే. అది అర్థరహితమైనచో ప్రయోజనం కలుగదు. ఉదా॥ ఒక మానవుడు నేను దేవుణ్ణి అని ప్రకటించి, తన దైవత్వాన్ని నిరూపించుటకు ఏదేని భవిష్యవాణి చేయగా ఆ భవిష్యవాణి పూర్తి అయినను అతడు దేవునిగా నమ్మబడుట సమంజసం కాదు.

కానీ ఇచట నేను తమరిని ప్రశ్నించదలచిన విషయం ఏమనగా

నేను సువార్తవాణి పొందుతున్నట్లు, అల్లాహ్ తరపున అవతరించబడినట్లు దావా చేసినప్పుడు క్రీ॥ శ॥ 1888వ సం॥లో మీకు సుపరిచితులైన మిర్జా ఇమాముద్దీన్ 'చశ్మ నూర్' అమృత్సర్‌లో నాకు పోటీగా కరపత్రం ముద్రించి నాతో సంకేతం అడిగెను. అప్పుడు సంకేతం ప్రదర్శించుటకు ఒక భవిష్యవాణి చేయబడెను. అది నూర్ అఫ్షాఁ పత్రిక 1888 మే 10వ సంచికలో ప్రచురించబడెను. దాని వివరాలు అదే పత్రికలో మరియు నా పుస్తకం 'ఆయినా కమాలాతె' ఇస్లాం 279,280వ పుటలలో ఉన్నవి. ఆ భవిష్యవాణి తన గడువు లోపు అనగా 1892 సెప్టెంబర్ 30వ తేదీన కార్యరూపం దాల్చెను. అది సంకేతమా కాదా అని ఇప్పుడు మిమ్ములను పరీక్షించుటకు నేను మిమ్ములను ప్రశ్నిస్తున్నాను. అది సంకేతం కానిచో దానికి గల కారణమేమెటి? ఒక వేళ అది సంకేతం అయినచో దానిని మీరు తిలకించడమే కాకుంగా నూర్ అఫ్షాఁ 1888 మే 10వ తేదీ నాటి సంచికతో పాటు 1888 జూలై 10వ తేదీన జారీ చేయబడిన నా కరపత్రం లో గడువుతో పాటు ముద్రించబడెను. ఆ సంకేతంతో కూడ ప్రయోజనం పొందుతు తమను తాము సంస్కరించుకొనుట మీ ధర్మమా కాదో మీరే చెప్పండి. ఒక వేళ తమను సంస్కరించుకున్నచో ఎంత మేరకు సంస్కరించు కున్నారో, ఎంత వరకు క్రైస్తవ సూత్రాన్ని వీడినారో దయ చేసి మాకు కూడా సమాచారం అందించండి. ఎందుకనగా ఈ సంకేతం ఏదో పాతది కాదు. ఒక రకంగా ఇది నిన్నటి విషయమే. నూర్ అఫ్షాఁతో పాటు 1888 జూలై 10వ తేదీ నాటి నా కరపత్రంలో ప్రచురించబడెను. అది మీ నియమాలన్నింటి ప్రకారమున్నది. నా దృష్టిలో అది మీ న్యాయానికి అనుగుణంగా ఉన్నది. ఒక వేళ మీరు ఆ సంకేతాన్ని నమ్మినచో తమ అంగీకారం మేరకు తమ తప్పును సరిదిద్దుకున్నచో భవిష్యత్తులో తమను గొప్పగా సంస్కరించుకొనుటకు మీరు సిద్ధంగా ఉన్నారని నాకు పూర్తి నమ్మకమున్నది. ఈ సంకేతంతో కనీసం మీరు కొంచమైనా ప్రభావితమై

ఇట్లు తమ అంగీకారాన్ని ప్రచురించవచ్చును. అనగా ఇప్పటికి సంపూర్ణ నమ్మకంగా కాకున్నను గట్టి నమ్మకంతో నాకు ఇస్లాం మాత్రమే సత్యమైన ధర్మమని తెలుస్తుంది. ఎందుకనగా దానిని బలపరుస్తు చేయబడిన భవిష్యవాణి పూర్తి అయినది. ఇమాముద్దీన్ ఇస్లాం తిరస్కృతుడే కాక ఒక నాస్తికుడైన వ్యక్తి అని మీకు తెలుసు. నేను సువార్తవాణి పొందుతున్నాననే విషయం కొరకు ఒక సంకేతం అడిగెను. దానిని అల్లాహ్ తఆలా స్వయంగా అతని సమీప బంధువులపై పూర్తి చేసి నిర్ణయాత్మకంగా తీర్పు ఇచ్చెను. ఈ సంకేతాన్ని రద్దు చేయు లేదా స్వీకరించు విషయం గురించి మీరు తప్పక సమాధానం ఇవ్వండి. లేనిచో మా తరపున మీపై ఉన్న మొదటి శ్రేష్టమైన ఋణంగా భావించబడును.

## (4) విమర్శ

ముబాహలాలు కూడా మహిమలలోని ఒక రకమైనవే. కానీ మేము క్రొత్త నిబంధన ప్రకారం ఎవ్వరి కొరకు శాపాన్ని కోరలేము. కావున తమరికి స్వేచ్ఛ ఉన్నందున ఇష్టమొచ్చినది అడగవచ్చును. సమాధానం కొరకు ఒక సంవత్సరం వరకు నిరీక్షించవచ్చును.

## సమాధానం

గౌరవనీయులారా! ముబాహలలో ప్రతిపక్ష సభ్యులపై శాపం వేయుట అనివార్యం కాదు. ఇలా చెప్పడంతో సరిపోతుంది. ఉదా॥ ఒక క్రైస్తవుడు ఇట్లనవచ్చును. వాస్తవానికి మసీహ్ దేవుడని, పవిత్ర ఖుర్ఆన్ సర్వశక్తిమంతుడైన దేవుని శాసనం కాదని నేను పూర్తి నమ్మకంతో చెప్తున్నాను. ఈ వాక్యాలలో నేను అసత్యుడనైతే సర్వశక్తిమంతుడైన దేవుని శాపం నా మీద పడుగాక! ఈ రకమైన మబాహల ఇంజీల్ (క్రొత్త నిబంధన) కు విరుద్ధం కాదు. పూర్తిగా దానికనుగుణంగా ఉన్నది. తమరు శ్రద్ధతో క్రొత్త నిబంధనను పఠించండి.

ఇంకా తమరు సంకేతం ప్రదర్శించలేక పోయినచో నేను ఒక్కడినే

ప్రదర్శించుటకు సిద్ధమని ఇంతకు ముందే నేను వ్రాశాను. నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. కాని మీరు పైన పేర్కొన్న విధంగా తమ అంగీకార పత్రాన్ని ప్రచురించండి. మీరు చెప్పిన సమయాన వెంటనే నేను అమృత్సర్ కు చేరుకుంటాను. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం (యేసు క్రీస్తు) ను దేవునిగా చిత్రీకరించిన రోజు నుండే క్రైస్తవ మతం అంధకారంలో పడిన విషయం నాకు ముందే తెలుసు. ఫలితంగా క్రైస్తవులు ఒక సత్యమైన, సంపూర్ణ, పవిత్ర సందేశహరుడు, ఉత్తమోత్తమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించారు. ఇస్లాం సజీవ కాంతులకు పోటీ పడే శక్తి క్రైస్తవ గౌరవనీయులలోని ఏ ఒక్కరిలో లేదనే విషయం కూడా నాకు తెలుసు. క్రైస్తవ గౌరవనీయుల నాలుకపై నానుతున్న మోక్షం, శాశ్వత జీవితం ముస్లింలలోని సంపూర్ణ వ్యక్తులలో సూర్యుని వలె ప్రకాశిస్తున్నట్లు నేను చూస్తున్నాను. అంధకారం నుండి బయటికి తీసి తన జ్యోతిలో ప్రవేశించుకునే అద్భుత శక్తి ఇస్లాంలో గలదు. అదే జ్యోతి శుభంతో విశ్వాసునిలో ఆమోద లక్షణాలు బహిర్గమైతాయి. కావున విశ్వాస జీవితం కేవలం సంపూర్ణ ముస్లింలకే లభిస్తుందని నేను ఎంతో గట్టిగా, దావాతో చెప్తున్నాను. ఇదే ఇస్లాం సత్యానికి నిదర్శనం.

ఇంత వరకు మీ ఉత్తరానికి అనివార్య సమాధానం ముగిసింది. ఈ కరపత్రాన్ని ఒక పుస్తకం రూపంలో రచించి మీకు, డా॥ క్లార్క్ గారికి రిజిస్ట్రీ ద్వారా పంపుతున్నాను. ఇప్పుడు నా తరపున నిర్ణయాత్మక నిదర్శనం పూర్తి అయినది. దీని తర్వాత ఏమి చేయాలనే అధికారం మీకున్నది.

وَالسَّلَامُ عَلٰی مَنِ اتَّبَعَ الْهُدٰی

(అనగా సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

ఇట్లు

***మిర్జా గులాం అహ్మద్***

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్

# షేఖ్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గురించి ఒక భవిష్యవాణి

షేఖ్ ముహమ్మద్ హుసేన్ అబూసయీద్ (బటాల్వీ) పరిస్థితి ఇటీ వలె దయనీయంగా మారింది. నన్ను ఈ వ్యక్తి అవిశ్వాసి అని భావిస్తాడు. అతను సిద్ధం చేసిన అవిశ్వాస పత్రంలో నా గురించి చాలా మంది పెద్దలు అక్ఫర్ (అత్యంత అవిశ్వాసుడు) అనే పదం కూడ ఉపయోగించారు. వృద్ధుడైన తన గురువు నజీర్ హుసేన్ ఢిల్లీని కూడ ఇతడు ఇదే ఆపదలో పడేశాడు. పవిత్రుడు అల్లాహ్‌యే. ఒక వ్యక్తి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను, అతని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసిస్తాడు, ఉపవా సాలు, నమాజును పాటిస్తాడు, ఖిబ్లాను నమ్ముతాడు, ఆచరణ విషయాలలో ఇసుమంత కూడ దైవ గ్రంథం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ (పద్ధతి)ని వీడడు. పవిత్ర ఖుర్ఆన్ సూక్తి

فَلَمَّاتَوَفَّيْتَنِىْ

(అల్ మాయిదహ్:5/118) అనగా 'నువ్వు నాకు మరణం నొసంగినప్పుడు' అను నిదర్శనం ప్రకారం హజ్రత్ మసీహ్ అలైహిస్సలాంను మృతులలో పరిగణిస్తున్న ఏకైక కారణంతో అటువంటి వ్యక్తిని మియాఁ బటాల్వీ అవిశ్వాసి మాత్రమే కాక అత్యంత అవిశ్వాసి అని నిర్ణయిస్తున్నాడు. ఇలాగే వాగ్దత్త మసీహ్ ఇదే సమాజంలో జన్మించుననే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం వరుసగా అందిన సువార్తవాణీలు, స్పష్టమైన సంకేతాల వలన తనను తాను వాగ్దత్త మసీహ్‌గా ప్రకటించు కున్నాను. మియాఁ బటాల్వీ ఆరోపిస్తు ఇట్లు కూడా చెప్తుంటాడు. అనగా

నేను దేవదూతలను తిరస్కరిస్తాను, మహా ప్రవక్త مِعۡرَاج (మీరాజ్:అనగా నిఘంటువు ప్రకారం పైకి ఎక్కుట. అల్లాహ్ తఆలా అనుగ్రహంతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దివ్య స్వప్నంలో ప్రయాణించి ఆకాశంలో వివిధ దైవ క్షేత్రాలను సందర్శించిన సంఘటన)ను విశ్వసించ నని, ప్రవక్తుత్వ ప్రకటనకర్తనని, మహిమలను కూడా నేను నమ్మనని ఆరోపిస్తున్నాడు. అల్లాహ్‌యే అత్యంత పవిత్రుడు. నన్ను అవిశ్వాసిగా నిర్ణయించుటకు ఈ నిస్సహాయుడు ఎన్నో నిందలు మోపాడు. ఒక ముస్లిం వ్యక్తిని ప్రజలందరు ఎలా అవిశ్వాసి అని నమ్మాలో అనే బాధలలోనే మరణిస్తున్నాడు. క్రైస్తవులు, యూదులను మించిన అవిశ్వాసుడని నిర్ణయిస్తున్నాడు. ఇప్పుడీ వ్యక్తి పరిస్థితి చాలా దయనీయంగా మారిందని అతణ్ణి చూచిన ప్రజలు అంటున్నారు. కలిమా చదువుతున్న వ్యక్తిని ఎందుకు అవిశ్వాసి అని అంటున్నావు, దేవునితో భయపడుమని ఎవరైనా అతణ్ణి అన్నచో తిరిగి అతణ్ణే చుట్టుముట్టి చాలా దూషించి నా గురించి అతడు తప్పక అవిశ్వాసి, అవిశ్వాసులందరిలో పెద్ద అవిశ్వాసి అని అంటాడు. ఈ దయనీయ స్థితిలో తప్పక ఇతని మేలు కొరకు ప్రార్థన చేయండని ఇతని శ్రేయోభిలాషులతో మేము కోరుతున్నాము. ఇప్పుడు ఇతని నావ ఎటువంటి సుడిగాలిలో చిక్కుకున్నదనగా ఇప్పుడు ఇతడు తప్పించుకొనుట చాలా కష్టమే అని తెలుస్తుంది.

وَ اِنِّيۡ رَاَيۡتُ اَنَّ هٰذَا الرَّجُلَ يُؤۡمِنُ بِاِيۡمَانِيۡ قَبۡلَ مَوۡتِهٖ
وَرَاَيۡتُ كَاَنَّهٗ تَرَکَ قَوۡلَ التَّكۡفِيۡرِ وَتَابَ وَهٰذِهٖ رُؤۡيَايَ وَاَرۡجُوۡ
اَنۡ يَّجۡعَلَهَا رَبِّيۡ حَقًّا وَالسَّلَامُ عَلٰى مَنِ اتَّبَعَ الۡهُدٰى

అనగా ఈ వ్యక్తి తాను మరణించక ముందే నా విశ్వాసాన్ని విశ్వసించినట్లు

నేను చూశాను. అతను అవిశ్వాస ప్రకటనను విడిచి పెట్టి పశ్చాత్తాపపడి నట్లు కూడ నేను చూశాను. నా దేవుడు ఈ స్వప్నాన్ని పూర్తి చేస్తాడని నేను ఆశిస్తున్నాను. సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

ఇట్లు

***మిర్జా గులాం అహ్మద్***

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్,

దివి: 4 మే 1893

# (వాగ్దత్త మసీహ్ పేరున ముహమ్మద్ బఖ్ష్ ఉత్తరం)

اَلۡحَمۡدُ لِلّٰہِ نَحۡمَدُہٗ وَنَسۡتَعِیۡنُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ

(అనువాదం: సకల సంకీర్తనములు అల్లాహ్‌కే, మేము అతణ్ణి ప్రశంసిస్తున్నాము, అతనితోనే సహాయం ఆశిస్తున్నాము. అలాగే అతని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆశీస్సులు అందుగాక!)

గౌ॥ శ్రేయోభిలాషులు, ఈ కాలపు సంస్కర్త, మహాశయులైన విద్యావంతులు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మ సేవకులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారికి!

నా పేరు ముహమ్మద్ మఖ్ష్:

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు.

తమరితో మనవి చేయునదేమనగా కొంత కాలము నుండి జండియాలా క్రైస్తవులు చాలా అల్లరి చేయడమే కాక నేడు అనగా 1893 ఏప్రిల్ 11వ తేదీన జండియాలా క్రైస్తవులు డాక్టర్ మార్టిన్ క్లార్క్ అమృత్సర్ గారి ద్వారా ఒక ఉత్తరం నా పేరున రిజిస్ట్రీ చేసి పంపినారు. దాని యొక్క నకలును ఈ ఉత్తరానికి వెనుక భాగాన తమరు దర్శించగలరు.

జండియాలా ముస్లింలు తమ విద్యావంతులు, ధార్మిక పెద్దలను పిలుపించుకొని ఒక సమావేశం నిర్వహించి సత్యమైన ధర్మం గురించి పరిశోధనలు జరపవలెను, లేనిచో ఇక ముందు ప్రశ్నించకుండా మౌనం పాటించవలెనని క్రైస్తవులు అందులో చాలా గట్టిగా వ్రాశారు.

తమరితో సవియనంగా మనవి చేయునదేమనగా జండియాలా లోని అధిక ముస్లింలు బలహీనులు, పేదలుగానే ఉన్నారు. కావున తమరు

జండియాలా ముస్లిం ప్రజలకు సహకరించగలరని నేను తమరితో విన్నవించుకుంటున్నాను. లేనిచో ఇస్లాం ప్రజలు అవమానానికి గురవుతారు. క్రైస్తవుల ఉత్తరాన్ని చదివి వారికి లేఖలో సమాధానం ఏమి వ్రాయాలో కూడా మాకు తెలుపగలరు. తమరు ఆదేశించిన విధంగా మేము ఆచరింతుము.

ముగింపు.

తప్పక సమాధానం పంపుతారని ఆశిస్తు

ఇట్లు

***ముహమ్మద్ బఖ్ష్ పాంధా***

మక్తబ్ దేసీ జండియాలా,

జిల్లా మరియు తహ్సీల్ అమృత్సర్

తేది: 11 ఏప్రిల్ 1893

# ముహమ్మద్ బఖ్ష్ పాంధా పేరున డాక్టర్ మార్టిన్ క్లార్క్ గారి లేఖ

శ్రీయుత గౌరవనీయులైన ముహమ్మద్ బఖ్ష్ మరియు సమస్త సభ్యులైన జండియాలా ముస్లింల గారలకు!

గౌరవనీయులారా! సలాం తెలిపిన తర్వాత తమరికి స్పష్టంగా తెలియజేయునదేమనగా ప్రస్తుత రోజులలో జండియాలా పట్టణంలో క్రైస్తవులు మరియు ముస్లింల మధ్య ధార్మిక చర్చలు చాలా వాడీ వేడీగా జరుగుతున్నాయి. మీ ధర్మానికి చెందిన కొందరు వ్యక్తులు క్రైస్తవ మతాన్ని విమర్శిస్తున్నారు. అనేక మంది ప్రశ్న జవాబులు లేవనెత్తుతున్నారు లేదా కోరుతున్నారు. ఇదే విధంగా క్రైస్తవులు కూడా ముహమ్మదీయ మతం గురించి చాలా పరిశోధనలు చేశారు. తద్వారా పరిస్థితి చేతులు దాటిపోతుంది. కావున ఒక బహిరంగ సభ నర్విహించవలెను. అందులో ముస్లింల తరపున వారికి నమ్మకమున్న, సంతృప్తి కలిగిన కొందరు పండితులు, పెద్దలు పాల్గొనవలెను, ఇలాగే క్రైస్తవుల తరపున కూడా కొందరు నమ్మకస్తులు పాల్గొనవలెను, ఫలితంగా ఈ రోజులలో ముదురుతున్న పరస్పర వివాదం పరిష్కారమై సత్యం మరియు అసత్యం, అబద్ధం, బూటకం నిరూపితమగుట ఈ లేఖకుని (అనగా నా) దృష్టిలో ఎంతో ఉత్తమం. జండియాలా ముస్లింలలో మీరు సాహసవంతులుగా పరిగణింపబడతారు. అందుకే జండియాలా క్రైస్తవుల తరపున మేము మీతో మనవి చేయునదేమనగా మీరు స్వయాన లేదా తమ సహచర మతస్తులతో సలహాలు, సంప్రదింపులు జరిపిన తర్వాత ఒక తేదీ లేదా సమయాన్ని నిర్ణయించండి. మీకు నమ్మకమున్న విద్యావంతున్ని పిలుచు కోండి. నిర్ణీత సమయంలో మేము కూడ మా తరపున ఒక విద్యావంతున్ని

ప్రవేశపెట్టుతాము. తద్వారా ఆ బహిరంగ సభలో పైన ప్రస్తావించబడిన విషయాలు ఉత్తమ రీతిలో పరిష్కరించ బడును. దేవుడు అందరికి సత్పథము నొసంగుగాక! ఏదో మొండితనం లేదా పీడనం లేదా వ్యతిరేకత వలన ఈ సమావేశాన్ని కోరుకోవడం లేదు. వాస్తవానికి సత్యమైన విషయాలు, నచ్చిన విషయాలు ప్రజలందరికి అవగతం కావాలని మాత్రమే సంకల్పించాము.

ఇంకా మనవి చేయునదేమనగా ముస్లింలు ఇటువంటి చర్చా వేదికలో పాల్గొనుటకు విముఖులైనచో భవిష్యత్తులో గొప్పగా చెప్పుకునే తమ మాటలను వీడవలెను, తమ సంభాషణలో ఉద్రేకంగా మాట్లాడకూడదు, ఇలాగే ప్రకటనలు లేదా ఇతర సందర్భాలలో నిదర్శన రహిత, నిష్ప్రయోజనకర చర్చలకు దిగకుండా మౌనం పాటించవలెను. దయచేసి ఈ లేఖకు త్వరగా సమాధానం పంపండి. ఎందుకనగా మీరు మా ఆహ్వానాన్ని స్వీకరించినచో సమావేశానికి మరియు అందులో చర్చించాల్సిన వివిధ అంశాల గురించి మేము మంచిగా సన్నాహాలు చేసుకోవచ్చును.

సలాంతో ఈ ఉత్తరాన్ని ముగిస్తున్నాను.

తమరికి పంపుతున్న ఈ ప్రతి అసలైనది.

ఇట్లు

జండియాలా క్రైస్తవులు

మార్టిన్ క్లార్క్ అమృత్సర్

సంతకం అంగ్లంలో గలదు

# మిర్జా గులాం అహ్మద్ గారి తరపున జండియాలా క్రైస్తవుల పేరున వ్రాసిన రిజిస్ట్రి ఉత్తరం – దివి: 13 మే 1893

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

(అపారదయామయుడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర)

జండియాలా క్రైస్తవ సోదరుల గారలకు!

అనివార్య గౌరవాలతో తెలుపునదేమనగా తమరు గౌ!! మియాఁ బఖ్ష్ గారికి పంపిన ఉత్తరాన్ని మొదటి నుండి చివరి వరకు చదివినాను. తమరు ఆలోచించిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఆ విషయాలను చదివిన తర్వాత నాకెంత ఆనందం కలిగిందో ఈ సంక్షిప్త ఉత్తరంలో ఆ భావాలను నేను తెలుపలేను. రోజు రోజుకు కలహించుకొనుట మంచిది కాదనే విషయం పూర్తిగా నిజమైనదే. దీని వలన శత్రుత్వాలు పెరుగుతాయి, రెండు పక్షాల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంది. ఇది ఒక చిన్న విషయమే అయినను దీనిని మించిన మరియు ప్రస్తావించదగ్గ ముఖ్యమైన మరో విషయమేమనగా రెండు పక్షాల సభ్యులు మరణించి ఈ ప్రపంచాన్ని వీడువారే. కావున అధికారికంగా చర్చించి సత్యాన్ని ప్రకటించనిచో తమ ప్రాణాలతో పాటు ఇతరులపై దౌర్జన్యం చేసినవారవుతారు. ఇంకా నాకు అర్థమైన విషయమేమనగా జండియాలా ముస్లింలకు మాకంటే ఎక్కువ హక్కు లేదు. ఎందుకనగా పవిత్ర దయామయుడైన దేవుడు నన్ను ఈ పనుల కొరకే పంపెను. కావున ఇటువంటి సమయంలో నేను మౌనం దాల్చుట ఘోర పాపమగును. అందుకే ఈ పని కొరకు నేనే హాజరవుతానని మీకు సమాచారం పంపుతున్నాను. అనేక సంకేతాలతో తమకు తమ, తమ ధర్మం అల్లాహ్ తఆలా తరపున లభించిందని రెండు పక్ష సభ్యులు

ప్రకటించుకుంటున్న విషయం విధితమే. ఏ నిదర్శనాల వలన తమ ధర్మాన్ని సజీవమని భావిస్తున్నారో ఆయా నిదర్శనాలు కథల రూపంలో ఉండకూడదని, అవి నిదర్శనాల రూపంలోనే ఇప్పటికి స్పష్టంగా ఉన్నట్లు కూడ రెండు పక్షాలు అంగీకరిస్తున్నవి. ఉదా॥ ఫలానా ప్రవక్త మహిమతో ఇలాంటి, ఇటువంటి రోగులకు ఆరోగ్యం కలిగించెనని ఏదేని ఒక గ్రంథం లో ప్రస్తావించబడినచో ఇది లేదా ఇటువంటి విషయాలు ఈ కాలపు ప్రజల కొరకు స్పష్టమైన, నిశ్చయ నిదర్శనంగా నిలువలేవు. ఇదొక వార్త మాత్రమే, దీనిని ఒక తిరస్కృతుని దృష్టిలో ఇది రెండు రకాలు అనగా నిజం లేదా అబద్ధం కావచ్చును. వాస్తవానికి తిరస్కృతుడు ఇటువంటి వార్తలను ఒక కథగా భావించును. ఇందుకే ఇంజీల్లో పొందుపర్చబడిన మసీహ్ మహిమలతో ఐరోపా తత్వజ్ఞానులు ఎలాంటి ప్రయోజనం పొందలేక పోవడమే కాక దాని పట్ల నవ్వుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయం ఒక సులభ చర్చావేదిక అగును. అదేమనగా ఒక ముస్లిం కొరకు పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటువంటి బోధన, లక్షణాల ప్రకారం ముస్లింలలోని ఒక వ్యక్తి తనను తాను నిరూపించుకోవలెను. తనను నిరూపించుకోలేని యెడల అతడు ముస్లిం కాదు, అసత్యుడగును. ఇదే విధంగా గౌరవ క్రైస్తవులలోని ఒక సభ్యుడు పవిత్ర ఇంజీల్లో ప్రస్తావించ బడిన బోధన, లక్షణాల ప్రకారం తనను నిరూపించుకోవలెను. అతడు తనను నిరూపించుకోలేని యెడల అతడు క్రైస్తవుడు కాదు, అసత్యుడగును. ఏ కాంతిని తమ ప్రవక్తలు ప్రసాదించారో అది ఒక్కరికే పరిమితం కాక ఇతరులకు కూడ ఉపయోగపడునని రెండు పక్షాల సభ్యులు ప్రకటిస్తున్న తరుణంలో ఏ ధర్మంలో అది ఇతరులకు ప్రాప్తి అగునో అదే ధర్మం బుద్ధిమంతుల దృష్టిలో సజీవ, సత్యమైనదని రుజువగును. ఒక పవిత్ర కాంతి, దాని సంపూర్ణ లక్షణాలతో కూడిన జీవితాన్ని మనం ఒక ధర్మం ద్వారా పొందనప్పుడు అటువంటి ధర్మం నోటిమాటల కంటే ఎక్కువ

కానే కాదు. ఒక ప్రవక్త పవిత్రునిగా ఉండెను, కాని మనలో ఎవ్వరిని పవిత్రునిగా మార్చలేడు, తాను మహిమాన్వితునిగా ఉండెను, కాని మరొకరిని మహిమాన్వితునిగా మార్చలేడు, తాను సువార్తవాణి పొందే వాడు కాని మరొకరిని సువార్తవాణి పొందేటట్లు చేయలేడని మనం నమ్మినను అటువంటి ప్రవక్తతో మనకు కలిగే ప్రయోజనం ఏమిటి? సకల సంకీర్తనములు అల్లాహ్‌కే అంకితం, అతని దయానుసారం మా యజమాని, మహా ప్రవక్త, ఖాతముల్ అన్బియా (సర్వోన్నత ప్రవక్త) అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా లేకుండిరి. వారికి లభించిన కాంతిని ఈ లోకంలోని అనేక మందికి వారి సామర్థ్యాన్ని బట్టి ప్రసాదించిరి. తన కాంతియుత సంకేతాలతో వారు గుర్తించబడ్డారు. వారొక శాశ్వత కాంతి రూపంలో పంపబడ్డారు. వారి కంటే ముందెవరు శాశ్వత కాంతి రూపంలో పంపబడలేదు. వారు అవతరించనిచో లేదా వారు చెప్పనిచో హజ్రత్ మసీహ్ (యేసు క్రీస్తు) ప్రవక్త అనబడుటకు మన వద్ద ఎలాంటి నిదర్శనం లేకుండెను. ఎందుకనగా అతని ధర్మం నిర్జీవమైనది, అతని కాంతికి సంకేతం లేదు, ఆ కాంతిలోని కొంత వెలుగు పొందిన ఎలాంటి వారసుడు లేడు. ఇప్పుడు ప్రపంచంలో సజీవంగా ఉన్న ధర్మం కేవలం ఇస్లాం మాత్రమే. ఇస్లాం, పవిత్ర ఖుర్‌ఆన్ కాంతులు మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఉన్నట్లే ఇప్పటికి తాజాగా ఉన్నవని నేను స్వీయ అనుభవాలతో తిలకించాను, పరీక్షించాను. వాటిని ప్రదర్శించుటకు మేమే బాధ్యులం. పోటీపడు శక్తి ఎవరిలోనైనా ఉన్నచో ఉత్తర, ప్రత్యుత్తరాల ద్వారా మమ్ములను సంప్రదించ వచ్చును. وَالسَّلَامُ عَلٰى مَنِ اتَّبَعَ الْهُدٰى (అనగా సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!)

ఇంకా నేను స్పష్టం చేయదలచిన విషయమేమనగా నాకు పోటీగా నిలబడే వ్యక్తి ప్రఖ్యాత, గౌరవనీయ అంగ్ల పాద్రీలలో ఒకరు రావలెను. రెండు పక్షాల పోటీదారులు తమ జాతిలో శ్రేష్టులైనప్పుడే ఈ పోటీ,

చర్చా వేదిక అసలు ఉద్ధేశమైన ప్రభావం ప్రజలపై పడే అవకాశమున్నది. అలా కుదరని పరిస్థితిలో ఒక మెట్టు క్రిందికి దిగి **నిర్ణయాత్మక వాదన** కొరకు ఈ పోటీకి పాద్రీ ఇమాదుద్దీన్ గారు లేదా పాద్రి ఠాకుర్ దాస్ గారు లేదా మిస్టర్ అబ్దుల్లాహ్ ఆథమ్ గారు క్రైస్తవుల తరపున ఎన్నుకో బడినను నేను ఒప్పుకుంటాను. వీరి పేర్లను ఏదేని ఒక పత్రికలో ప్రచురించి ఒక ప్రతి నాకు కూడ పంపగలరు. ఆ ప్రతి పంపిన తర్వాత నేను కూడ పోటీలో పాల్గొంటున్న విషయాన్ని కరపత్రంలో ముద్రింతును. ఒక ప్రతిని నా పోటీదారునిగా కూడ పంపుతాను. కాని గుర్తుచుకోవలసిన విషయేమనగా ముస్లింలు మరియు క్రైస్తవుల మధ్య సుదీర్ఘ కాలం నుండి వివాదం కొనసాగుతుంది. అప్పటి నుండి వాదోప వాదాలు జరిగినవి, అనేక పుస్తకాలు వ్రాయబడినవి. పవిత్ర ఖుర్‌ఆన్ మీద చేయబడే విమర్శలు వేరే రకంగా బైబిల్ మీద కూడ విమర్శలుగా నిలుస్తాయని, మా పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని విమర్శించినవి మరో రకంగా ఇతర ప్రవక్తల స్థాయిని విమర్శించే విధంగా ఉన్నాయని, హజ్రత్ మసీహ్ కూడా వాటికతీతం కాదని ఇస్లాం పండితులు స్పష్టంగా నిరూపించారు. వాస్తవానికి ఇలాంటి విమర్శల పరంగా సర్వశక్తి మంతుడైన అల్లాహ్ మీద కూడ విమర్శలు కలుగుతాయి. కావున సజీవ ధర్మం లేదా నిర్జీవ ధర్మం పరీక్ష గురించి ఈ చర్చలు జరుగును. ఏ ఆధ్యాత్మిక లక్షణాలను ఒక ధర్మం, గ్రంథం దావా చేసెనో అవి ఇప్పటికి అందులో ఉన్నాయో లేదో పరీక్షంచబడును. లాహెూర్ లేదా అమృత్సర్ ప్రాంతంలో రెండు పక్షాల విద్యావంతుల సమావేశంలో ఈ చర్చలు జరుగుట సముచితమని నేను భావిస్తున్నాను.

ఇట్లు

*మిర్జా గులాం అహ్మద్*

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్

# అమృత్సర్ మెడికల్ మిషన్

## 18 ఏప్రిల్ 1893

శ్రీయుత గౌ॥ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారికి!

సలాం తెలుపుతు వ్రాయునదేమనగా తమరి ఉత్తరం ముట్టినది. దానిని చదివిన తర్వాత చాలా అనందం కలిగింది. ప్రత్యేకంగా జండియాలా ముస్లింలకు తమరి లాంటి ప్రతిభావంతులైన గొప్ప వ్యక్తి లభించినందుకు. కాని మా దావా (పోటీ) మీతో కాక జండియాలా ముహమ్మదీయులతో ఏర్పడినది. మేము మీ ఆహ్వానాన్ని స్వీకరించలేము. మేము వారికి ఉత్తరం వ్రాసినందున వారి తరపున సమాధానం కొరకు ఇప్పటికి ఎదురు చూస్తున్నాము. మీరు వారికి సహకరించదలచినచో మీ సహాయం ఆశిస్తున్నవారికే మీరు ఉత్తరం వ్రాసి ఈ విషయాన్ని తెలియ జేయుట సరియైన అధికారిక పద్ధతి అనబడును. వారు మిమ్ములను స్వీకరించి ఈ పవిత్ర యుద్ధం కొరకు తమ తరపున మిమ్ములను ప్రవేశ పెట్టినచో మాకెలాంటి అభ్యంతరం లేదు. వాస్తవానికి మాకు ఆనందం కలుగును. ఎందుకనగా మీరు విశాల భావాలు గల అనుభవజ్ఞులు. ఈ ప్రత్యేక చర్చల కొరకు మిమ్ములను స్వీకరించు అధికారం మాకు లేదు. జండియాలా ముస్లింలకే గలదు. కావున మీరు వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోండి. మేమెలాగు సిద్ధంగా ఉన్నాము. మీరు, వారు కలిసి నిర్ణయం తీసుకోవడమే ఆలస్యం.

తమరికి సలాములు (ఆశీర్వాదాలు).

★★★

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

(అపారదయామయుడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర)

ప్రియమైన పూజ్యులు గారికి!

అనివార్య గౌరవాలతో తెలుపునదేమనగా ఇదెంతో శుభకరమైన ఘడియ. తమరు తమ ఉత్తరంలో ప్రస్తావించిన మీ పవిత్ర యుద్ధం కొరకు నేను సిద్ధంగా ఉన్నాను. కొందరు నా సమీప మిత్రులను దూతలుగా నియమించి మీ వద్దకు పంపుతున్నాను. ఈ పవిత్ర యుద్ధం కొరకు మీరు పోటీదారునిగా నన్ను ఆమోదిస్తారని అశిస్తున్నాను.

జండియాలాలోని కొందరు ముస్లింల పేరున మీరు వ్రాసి పంపిన ఉత్తరంలో మాతో పోటీ పడుటకు ఎవరైనా ఉన్నారా అనే పంక్తిని చదివినప్పుడే నేనున్నానని నా ఆత్మ సమాధానమిచ్చెను. నా హస్తమున శక్తిమంతుడైన అల్లాహ్ ముస్లింలకు విజయం నొసంగి, సత్యాన్ని బహిర్గత పర్చును. మాకు లభించిన సత్యం, మాలో ఉదయించిన సూర్యుడు ఇప్పుడు రహస్యంగా ఉండుటకు సిద్ధంగా లేడు. ఇప్పుడా సూర్యుడు అద్భుతమైన కిరణాలతో ఉదయించి మనసులను జయిస్తు వారిని తమ వైపు ఆకర్షిస్తున్నట్లు నేను చూస్తున్నాను. కాని అది ఉదయించుటకు ఒక వేదుక అసవరముండెను. కావున గౌవరవనీయులైన తమరు ముస్లింలను పోటీకి ఆహ్వానించుట ఎంతో శుభకరమైన, పుణ్య వేదుక అగును.

మా పోటీ జండియాలా ముస్లింలతో జరుగును మరొకరితో కాదనే విషయంలో మీరు మొండిగా వ్యవహరిస్తారని నేను ఆశించడం లేదు. జండియాలాలో ఒక్క ప్రముఖ విద్యావేత్త లేడనే విషయం మీకు తెలుసు. అమాయక ప్రజలతో కలహించుకొంటూ తిరుగుట మీ స్థాయికి తగదు.

నా గురించి మీకు తెలిసిందే. గౌరవనీయులైన మీతో పోటీ పడుటకు పది సంవత్సరాల నుండి ఎంతో దాహంతో ఉన్నాను. వేలాది

ఉత్తరాలు ఉర్దు, ఆంగ్లంలో ఇదే దాహంతో, ఉత్సాహంతో మీ లాంటి గౌరవనీయ పాద్రీ గారలకు పంపాను. ఎలాంటి సమాధానం రానందున నిరాశకు గురై కూర్చున్నాను. ఆయా ఉత్తరాలలోని కొన్నిటిని తమరు దర్శించుటకు కూడా పంపుతాను. తద్వారా తమరి ఈ శ్రద్ధకు ప్రథమ అర్హుణ్ణి నేనే అని మీకు తెలియును.

ఒక వేళ నేను అసత్యున్ని అయినచో ప్రతి ఒక్క రకమైన శిక్షను అనుభవించుటకు సిద్ధంగా ఉన్నాను. మొత్తం పది సంవత్సరాల నుండి మైదానములో నిలబడి ఉన్నాను. మైదానంలో సైనికుడిగా పోరాడే స్థాయి గల వ్యక్తి నా దృష్టిలో ఏ ఒక్కడు లేడు. రోజు రోజు ముదురుతున్న వివాదం పరిష్కారమై ఏ ధర్మంనకు తోడుగా దేవుడున్నాడు, ఏ ప్రజలు నిజమైన దేవుణ్ణి విశ్వసిస్తున్నారో వారి కొన్ని ప్రత్యేక కాంతులు బహిర్గతం కావాలనే ఉద్ధేశమున్నచో నాతో పోటీ పడాలని ఇందుకు నేను సిద్ధంగా ఉన్నానని పూర్తి వినయంతో అభ్యర్తిస్తున్నాను.

హజ్రత్ మసీహ్ (యేసు క్రీస్తు) వాస్తవానికి దేవుడని, వారే భూమ్యాకాశాల సృష్టికర్త అనేది తమరి చాలా పెద్ద దావా. కాని మా వాదన ఏమిటంటే వారు సత్యమైన సందేశహరులు, ప్రవక్త, దేవుని ప్రియులు మాత్రమే కాని దేవుడు కానే కాదు. ఇటువంటి విషయాల పరిష్కారం కొరకే ఈ పోటీ జరుగును. సర్వశక్తిమంతుడైన దేవుడు నాకు నేరుగా తెలపినది ఏమనగా పవిత్ర ఖుర్ఆన్ అందించిన బోధనయే సత్యమైన మార్గం. ఇదే పవిత్ర దైవ ఏకత్వాన్ని ప్రతి ఒక్క సందేశహరుడు తన జాతికి అందించెను. కాని క్రమేణ ప్రజలు సన్మార్గం కోల్పోయి శక్తిమంతుడైన దేవుని స్థానాన్ని మానవులకు కేటాయించారు. మొత్తమ్మీద ఇదే విషయం గురించి చర్చ జరుగును.

వైభవోపేతుడైన దేవుని ప్రకోపం తన పని చూపే సమయం ఇప్పుడు ఆసన్నమైనదని నేను నమమ్ముతున్నాను. ఈ పోటీతో అధిక

ప్రజల కొరకు ప్రయోజనకర, ప్రభావిత ఫలితాలు వెలువడునని నేను ఆశిస్తున్నాను. యావత్ ప్రపంచం లేదా ఒక భారీ భాగం దేవుని దయానుగ్రహ మేఘాల నీడన ఉన్న ఒకే సత్యమైన, సజీవమైన ఏకైక ధర్మాన్ని స్వీకరించుట ఆశ్చర్యకర విషయమేమి కాదు. కావున ఈ చర్చ పృథ్వీ వరకే పరిమితం కాకుండా ఆకాశం కూడా ఇందులో పాల్గొనవలెను. ఆధ్యాత్మిక జీవితం, ఆకాశ ఆమోదం, విశాల భావాలు ఏ ధర్మంలో గలవనే విషయంలో మాత్రమే ఈ చర్చ జరగవలెను. నాతో పాటు నా పోటీదారుడు తమ తమ గ్రంథంలో గల ప్రభావాలను తమ తమ ఉనికి లో నిరూపించుకోవలెను. ఒక వేళ వీరు కోరుకున్నచో వివేకపరంగా కూడా ఈ రెండు విశ్వాసాలలో పరిష్కారం కావచ్చును. కాని అంతకు ముందు ఆధ్యాత్మిక, ఆకాశ పరీక్ష తప్పక నిర్వహించవలెను.

وَالسَّلَامُ عَلٰی مَنِ اتَّبَعَ الْهُدٰی

(అనగా సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!)

ఇట్లు

***మిర్జా గులాం అహ్మద్***

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్

23 ఏప్రిల్ 1893

# అమృత్సర్ - దివి:24 ఏప్రిల్ 1893

# డాక్టర్ క్లార్క్ గారి లేఖ అనువాదం

గౌ॥ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ నాయకులు గారికి!

గౌరవనీయులారా! మౌల్వీ అబ్దుల్ కరీం గారు గౌరవనీయ దూతలతో కలిసి ఇక్కడకు చేరుకొని తమరి ఉత్తరం నేరుగా నాకు అందించారు. పోటీకి ముస్లింల తరపున తమరు నాకు పంపిన ఆహ్వానాన్ని నేను సంతోషంతో స్వీకరిస్తున్నాను. చర్చకు అనివార్యమైన నియమ, నిబంధనలను మీ బృందం మీ తరపున నిర్ణయించెను. తమరు కూడా ఆయా నియమ, నిబంధనలు, ఏర్పాట్లను ఆమోదిస్తారని నేను నమ్ముతున్నాను. కావున దయచేసి తమరికి సమయం లభించినప్పుడు తమరు ఆయా నియమ, నిబంధనలను స్వీకరిస్తున్నారో లేదో నాకు సమాచారం పంపండి.

ఇట్లు

మీ విధేయుడు,

ఎచ్ మార్టిన్ క్లార్క్,

ఎం.డి.సి.ఎమ్. (అడంబరా)

ఎమ్.ఆర్.ఏ.ఎస్.సి.ఎమ్.ఎస్

## క్రైస్తవులు, ముస్లింల మధ్య జరుగు చర్చకు కుదిరిన షరతులు, ఏర్పాట్లు

(అంగ్లం నుండి అనువాదం)

1. ఈ చర్చ అమృత్సర్ నగరంలో జరుగును.

2. ప్రతి ఒక్క పక్షం నుండి యాభై మంది మాత్రమే హాజరవుతారు. యాభై టిక్కెట్లు మిర్జా గులాం అహ్మద్ గారు క్రైస్తవులకు అందిస్తారు. యాభై టిక్కెట్లు డాక్టర్ క్లార్క్ గారు ముస్లింల కొరకు మిర్జా గారికి అందిస్తారు. క్రైస్తవుల టిక్కెట్లను ముస్లింలు జమ చేయగా ముస్లింల టిక్కెట్లను క్రైస్తవులు జమ చేస్తారు.

3. ముస్లింల తరపున మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ గారు మరియు క్రైస్తవుల తరపున డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్ గారు పోటీలో పాల్గొంటారు.

4. వీరిద్దరికి తప్ప మరెవ్వరికి మాట్లాడే అనుమతి ఉండదు. వీరిరువురు తలా ముగ్గురిని సహాయకులుగా నియమించుకోవచ్చును. కాని ఈ సహాయకులకు కూడ మాట్లాడే అనుమతి ఉండదు.

5. వ్యతిరేక పక్షం ప్రచురణ నిమిత్తం సరిగ్గా వ్రాసుకొందురు.

6. ఒక్క పక్షం నుండి ఒకరు ఒక గంట కంటే ఎక్కువ మాట్లాడకూడదు.

7. ఏర్పాట్లలో సమితి అధ్యక్షుని నిర్ణయమే తుది తీర్పు.

8. ప్రతి ఒక్క పక్షం నుండి ఒక్కొక్కరు చొప్పున సమితికి ఇద్దరు అధ్యక్షులు అప్పుడే నిర్ణయించబడును.

9. చర్చా వేదికను డాక్టర్ హెన్రీ మార్టిన్ క్లార్క్ గారే నిర్ణయింతురు.

10. చర్చ సమయం ఉ॥ 9 గం॥ల నుండి ఉ॥ 11 గం॥లుండును.

11. మొత్తం చర్చ రెండు విడతలుగా జరుగును. (1) ఆరు రోజులు అనగా సోమవారం మే 22 నుండి మే 27 వరకు. 4 ఏప్రిల్ 1893వ తేదీన డా॥ క్లార్క్ గారి పేరున వ్రాసిన ఉత్తరంలో మిర్జా గారు పేర్కొన్నట్లు ప్రతి ధర్మం సజీవ లక్షణాలను నిరూపించవలెననే తమ దావాను అప్పుడు

ప్రవేశపెట్టుటకు వారికి అధికారముంటుంది.

12. అనంతరం రెండవ ప్రశ్న లేవనెత్తబడును. మొదట మసీహ్ దైవత్వ సమస్య గురించి. అనంతరం ఏదైనా మరో ప్రశ్న లేవనెత్తుటకు మిర్జా గారికి అధికారం ఉంటుంది. కాని ఆరు రోజుల వ్యవధిలోనే.

13. రెండవ విడత ఆరు రోజులుండును. అనగా మే 29 నుండి జూన్ 3 వరకు. (అవసరమున్నచో) ఈ కాలంలో తమ ఈ క్రింది ప్రశ్నలను ప్రవేశపెట్టుటకు మిస్టర్ అబ్దుల్లాహ్ ఆథమ్ గారికి అధికారముండును.

(అ) షరతులకతీతమైన దయ

(ఆ) బలవంతం, దైవిక నిర్ణయం

(ఇ) నిర్బంధ విశ్వాసం

(ఈ) పవిత్ర ఖుర్ఆన్ దైవ వాక్యమనే సాక్ష్యం

(ఉ) ముహమ్మద్ గారు (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ ప్రవక్త అనుటకు సాక్ష్యం. ఆరు రోజుల లోపు వారు ప్రశ్నించవచ్చును కూడా.

14. మే 15 వరకు టికెట్లు జారీ కావలెను. ఆ టికెట్లు ఇట్లుండవలెను.

15. క్రైస్తవులు మరియు డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్ ఖాన్ గారి తరపున ఈ క్రింది విధంగా నిబంధనలు తప్పక పాటించవలెనని వ్రాయబడెను.

"డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్ ఖాన్ గారి తరపున నేను (క్రింద సంతకం చేయబడును) సాక్ష్యంగా సంతకం చేస్తున్నాను. పైన ప్రస్తావించబడిన షరతులలో ఏ ఒక్క షరతును ఉల్లంఘించుట, ఉల్లంఘించిన వ్యక్తి తరపున ఒక అంగీకారం అనివార్యమని భావించబడును."

(16) ఉపన్యాసాలు అసలైనవని తెలుపుటకు వాటి మీద అధ్యక్షులు గారలు మరియు ఉపన్యాసకులు తమ తమ సంతకాలు చేయవలెను.

సంతకం

హెన్రీ మార్టిన్ క్లార్క్-ఎమ్.డి. తదితరుల

అమృత్సర్- దివి: 24 ఏప్రిల్ 1893

**నమూనా టికెట్**

**చర్చ**

**డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్ ఖాన్ గారు అమృత్సర్ నివాసులు** మరియు

**మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ నివాసులు**

గారల మధ్య

క్రైస్తవులు ప్రవేశించు టికెట్

ప్రవేశానికి అనుమతి పొందిన వ్యక్తి:......................

క్రమ సంఖ్య:..........................................

సంతకం

మిర్జా గులాం అహ్మద్

**నమూనా టికెట్**

**చర్చ**

**డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్ ఖాన్ గారు అమృత్సర్ నివాసులు** మరియు

**మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ నివాసులు**

గారల మధ్య

ముస్లింలు ప్రవేశించు టికెట్

ప్రవేశానికి అనుమతి పొందిన వ్యక్తి:......................

క్రమ సంఖ్య:..........................................

సంతకం

డా॥ క్లార్క్

అమృత్సర్ - దివి:14-4-1893

## పాద్రీ గారల ఏప్రిల్ 24వ తేదీ నాటి ఉత్తరానికి ఏప్రిల్ 25వ తేదీన పంపబడిన రిజిస్ట్రి ఉత్తరం

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

(అపారదయామయుడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర)

అనివార్య గౌరవాలతో తెలుపునదేమనగా మీ లేఖను మొదటి నుండి చివరి వరకు విన్నాను. మీరు మరియు నా మిత్రులు సంతకాలు చేసిన ఆయా షరతులన్నింటిని నేను ఆమోదిస్తున్నాను. ఈ చర్చ, పోటీతో గల ప్రయోజనమేమిటో అనే విషయం గురించి మొట్ట మొదట నిర్ణయం తీసుకోవలసిన అవసరమున్నది. పంజాబ్, భారత్‌లో అనేక సంవత్సరాల నుండి క్రైస్తవులు మరియు ముస్లింల మధ్య జరుగుతున్న సాధారణ చర్చల మాదిరిగా ఒక చర్చగా ఇది నిలిచిపోవునా! వాటితో లభించినదేమనగా మేము క్రైస్తవులను ప్రతి విషయంలో ఓడించామని ముస్లింలు తమ దృష్టిలో భావిస్తుంటారు. క్రైస్తవులు కూడ మేము ముస్లింలను మాట్లాడకుండా చేశామని తమ పద్ధతిలో మాట్లాడుకుంటారు. ఇంత వరకే పరిమితమైనచో ఇది నిరుపయోగం, నిష్ప్రయోజనమగును. అనగా కొన్ని రోజులు చర్చలు, వాదనల గురించి అల్లరి కొనసాగిన తర్వాత ప్రతి ఒక్కరు తమ విజయాన్ని నిరూపించుకొనుటకు అనవసర మాటలు మాట్లాడుటకు అవకాశం లభించును తప్ప మరో ఫలితం వెలువడదు. కానీ హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం నిజంగానే దేవుడైనచో, సకల లోకాల సంరక్షకుడు, భూమ్యాకాశాల సృష్టికర్త వారే అయినచో సత్యం స్పష్టం కావాలని, ప్రపంచానికి సత్యం కనిపించాలని నేను కోరుకుంటున్నాను. అలాంటప్పుడు నిశ్చయంగా మేము అవిశ్వాసులమే కాదు అత్యంత అవిశ్వాసులం. ఇటువంటి స్థితిలో ఇస్లాం నిజమైన ధర్మం కాదు. కానీ హజ్రత్ మసీహ్

అలైహిస్సలాం దేవుని కేవలం ఒక దాసుడై, శక్తిమంతుడైన అల్లాహ్ ప్రవక్త అయినచో, సృష్టిలో గల లోపాలన్నింటిని వారు కలిగి ఉన్నచో ఒక బలహీన దాసుణ్ణి దేవునిగా కీర్తించుట గౌరవనీయ క్రైస్తవుల అత్యంత దౌర్జన్యం, మహా ఘోర అవిశ్వాసమనబడును. కనుమరుగైన దైవ ఏకత్వాన్ని మరల స్థాపించినందున, ఒక సత్యమైన గ్రంథం చేయవలసిన సంస్కరణ చేసి చూపించినందున, అవసరమున్న సమయంలో అవతరించినందున పవిత్ర ఖుర్ఆన్ అల్లాహ్ వాక్యమనుటకు ఇంతకు మించి మరో ఉత్తమ నిదర్శనం లేదు.

దేవుడు అంటే ఏమిటి, అతని సద్గుణాలు ఎట్లుండవలెననే సమస్య చాలా స్పష్టంగా ఉండెను. కాని ఈ సమస్య గౌరవనీయ క్రైస్తవులకు అర్థం కావడం లేదు. కనుక వారు సహేతుకమైన, ప్రాచీన పుస్తకాల చర్చలు వీరికి ఈ భారత దేశంలో ఎంతో ప్రయోజనం కలిగించినందున ఇప్పుడు చర్చ పద్ధతిని మార్చవలెను. కావున ముబాహల రూపంలో ఒక ఆధ్యాత్మిక పోటీ నిర్వహించడం కంటే సముచితమైన పద్ధతి మరొకటి లేదు. ఆ పద్ధతి ఏమనగా నా మిత్రులు స్వీకరించిన తరహాలో ఆరు, ఆరు రోజులు చర్చ జరగవలెను. అనంతరం ఏడవ రోజు ముబాహల జరగ వలెను. రెండు పక్షాల సభ్యులు ముబాహలలో ఇట్లు ప్రార్థన చేయవలెను. ఉదా॥ క్రైస్తవ సభ్యుడు ఇట్లు ప్రార్థన చేయవలెను.

> నేను విశ్వసిస్తున్న ఈసా మసీహ్ నాసిరి (యేసు క్రీస్తు) దేవుడే. పవిత్ర ఖుర్ఆన్ మానవ కల్పితం. అది సర్వశక్తి మంతుడైన దేవుని గ్రంథం కాదు. ఈ విషయంలో నేను సత్యవంతున్ని కాని యెడల ఒక సంవత్సరం లోపు నాకు అవమానం జరిగే విధంగా నాపై శిక్ష పడును గాక!

ఇలాగే నేను కూడా ఇట్లు ప్రార్థన చేయుదును.

> ఓ సంపూర్ణ, వైభవోపేతుడైన అల్లాహ్! మసీహ్ నాసిరి (యేసు

క్రీస్తు) నీ దాసుడు, నీ ప్రవక్త అని నాకు తెలుసు. దేవుడు కానే కాదు, పవిత్ర ఖుర్ఆన్ నీ పవిత్ర గ్రంథం, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ ప్రియమైన, పవిత్ర ప్రవక్త. ఈ విషయంలో నేను సత్యవంతున్ని కాని యెడల ఒక సంవత్సరం లోపు నాకు అవమానం జరిగే విధంగా నాపై శిక్ష పడును గాక! ఓ దేవుడా! ఒక సంవత్సరంలో వ్యతిరేకులందరు పోటీ పడలేనటువంటి సంకేతం నీ తరపున నన్ను బలపరుస్తు బహిర్గతం కాకపోవడమే నా అవమానానికి సరిపోవును.

ఒక సంవత్సరం లోపు ఒక పక్షంపై దేవుని ప్రకోపం రుజువైనచో లేదా ఒక పక్షాన్ని బలపరుస్తు ఆకాశ సంకేతం వెలువడినచో రెండవ పక్షాన్ని బలపరుస్తు అటువంటి సంకేతం రుజువు కానిచో ఓటమికి గురైన పక్షం విజయం సాధించిన పక్షపు ధర్మాని అనుసరించవలెను. అందుకు సిద్ధంగా లేనిచో సత్యం నిరూపితమై విజయం సాధించిన ధర్మ సహాయం కొరకు తమ మొత్తం ఆస్తిలోని అర్ధ భాగాన్ని అప్పగించవలెను. ఇటువంటి ఒప్పందం మీద రెండు పక్షాల సభ్యులు సంతకం చేసి కొన్ని పత్రికలలో ప్రచురించవలెను.

ఇట్లు

***మిర్జా గులాం అహ్మద్***

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్

# పదకోశం

(1) **ఆమీన్ :** (اٰمِیۡن)

ఏదేని దుఆ (ప్రార్థన) చేసిన తర్వాత పలుకు పదం ఇది. దీని అర్థం ఓ అల్లాహ్! ఆమోదించుము. దీని భావం ఇలాగే జరుగు గాక! అని కూడ కావచ్చును.

(2) **ముబాహల:** (مباھلہ)

అనగా రెండు పక్షాలు పరస్పరం శపించుకోవడం, ప్రార్థించడం. ధార్మిక పరిభాషలో సత్యం మరియు అసత్యం మధ్య నిర్ణయం తీసుకోవడం కష్టతరమైనప్పుడు రెండు పక్షాలు అబద్ధం చెప్పే వ్యక్తిని శిక్షించమని సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రార్థిస్తాయి.

(3) **మీరాజ్ :** (مِعۡرَاج)

నిఘంటువు ప్రకారం దీని అర్థం పైకి ఎక్కుట. కాని ఇస్లామీ పరిభాషలో దీని భావం అల్లాహ్ తఆలా అనుగ్రహంతో దివ్య స్వప్నంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణించి ఆకాశంలో వివిధ దైవ క్షేత్రాలను సందర్శించిన సంఘటన.

(4) **ముహద్దస్ :** (مُحَدَّث)

సర్వశక్తిమంతుడైన దేవుని నుండి సమృద్ధిగా ప్రత్యక్షతను పొంది దైవవాణితో సత్కరించబడిన వ్యక్తిని ముహద్దస్ అంటారు.

# Hujjatul Islam

(Telugu)

By

Hazrat Mirza Ghulam Ahmad Qadiani
The Promised Messiah & Imam Mahdi[a.s]